Crime Mirror
QR Code
https://epaper.crimemirror.com/

# క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption

హైదరాబాద్
8-12-2024
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:14
సంచిక: 25

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



# కేసీఆర్ ఏనాడైనా ప్రతిపక్ష పాత్రను పోషించారా?

## గెలిస్తే ఉప్పొంగడం... ఓడితే కుంగిపోవడమా కేసీఆర్?

- కేసీఆర్ స్థాయికి కుంగిపోవడం తగదు
- ఓడిపోగానే ఫాంహౌస్‌కు వెళ్లిపోయారు
- కేసీఆర్ గాలి బ్యాచ్‌ను తమ పైకి వదిలి వెళ్లారు
- తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి
- నల్గొండలో కాంగ్రెస్ విజయోత్సవ సభ నిర్వహణ
- మీరు దొంగల బండి ఎక్కితే మీపై ఉన్న గౌరవం పోతది
- కిషన్ రెడ్డి, ఈటల రాజేందర్‌కు సూచన
- బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

**నల్గొండ,(క్రైమ్ మిర్రర్):** ఈ ఏడాది కాలంలో కేసీఆర్ ఏనాడైనా ప్రతిపక్ష నేతగా తన పాత్రను పోషించారా? బీఆర్ఎస్ హయాంలో తమ ఎమ్మెల్యేలను లాక్కుంటే వెనుకడుగు వేయకుండా పోరాడామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గెలిస్తే ఉప్పొంగిపోవడం... ఓడితే కుంగిపోవడం కేసీఆర్ స్థాయికి తగదన్నారు. తాను గతంలో ఎమ్మెల్యేగా ఓడిపోయినప్పటికీ ప్రజల్లోనే ఉండి ఎంపీగా గెలిచానన్నారు. కానీ కేసీఆర్ ఒక్కసారి ఓడిపోతే కుంగిపోయి ఫాంహౌస్‌లోకి వెళ్లారని ఎద్దేవా చేశారు. నల్గొండలో నిర్వహించిన కాంగ్రెస్ విజయోత్సవ సభలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ గాలి బ్యాచ్‌ను తమ పైకి వదిలి వెళ్లారని మండిపడ్డారు. ప్రభుత్వం ఏ అభివృద్ధి కార్యక్రమం చేపట్టినా వద్దంటున్నారని, అలా చేస్తే తెలంగాణ ముందుకు ఎలా వెళుతుందని ప్రశ్నించారు.

మిగతా 2లో

## తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుపై వివాదం

- రేవంత్ రెడ్డి చర్యను తీవ్రంగా ఖండిస్తున్నా
- డిసెంబర్ 9న తెలంగాణ తల్లి విగ్రహ ప్రతిష్టను ఆపాలి
- ప్రముఖ రచయిత జూలూరి గౌరీశంకర్
- హైకోర్టును ఆశ్రయించిన జూలూరి గౌరీశంకర్
- ప్రజల మనోభావాలు దిబ్బతింటాయని పిటిషన్
- విగ్రహ ప్రతిష్ట నిలిపివేసేలా ఆదేశాలు ఇవ్వాలని వినతి



## తెలంగాణలో మార్పు భాజపాతోనే సాధ్యం

- ఎన్నికలు ఎక్కడ జరిగినా భాజపా
- జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణలో మార్పు భాజపాతోనే సాధ్యమవుతుందని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా అన్నారు. 13 రాష్ట్రాల్లో భాజపా, 6 రాష్ట్రాల్లో ఎన్డీయే కూటమి పాలిస్తోందన్నారు. జమ్మూకశ్మీర్‌లో అత్యధిక సీట్లతో విపక్షంలో ఉన్నాం.. ఎన్నికలు ఎక్కడ జరిగినా భాజపా గెలుస్తుందన్నారు.

మిగతా 2లో



## కూటమికి సారథ్యం వహిస్తా

- ఇండియా కూటమికి నాయకత్వం వహించేందుకు సిద్ధం
- భాగస్వామ్య పక్షాలు కోరితే సిద్ధంగా ఉన్నా..
- చానల్ ఇంటర్వ్యూలో మమతా బెనర్జీ కీలక వ్యాఖ్యలు
- మమతా బెనర్జీ ప్రకటనపై భాగస్వామ్య పక్షాల మిశ్రమస్పందన

**కోల్‌కత్తా, (క్రైమ్ మిర్రర్):** ఇండియా కూటమికి నాయకత్వం వహించేందుకు సిద్ధంగా ఉన్నానన్న బంగాల్ సీఎం, టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ ప్రకటనపై భాగస్వామ్య పక్షాల నుంచి మిశ్రమస్పందన వ్యక్తమవుతోంది.

## మీ పోరాటానికి అండగా ఉంటాం

- ప్రభుత్వం వేధింపులను మానుకోవాలి
- బాధితుల డిమాండ్లను పరిష్కరించాలి
- లగచర్ల బాధితుల పక్షాన బీఆర్ఎస్ పోరాటం
- అసెంబ్లీ సమావేశాల్లో లగచర్ల అంశం లేవనెత్తుతాం
- భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- కేటీఆర్‌ను కలిసిన లగచర్ల భూసేకరణ బాధితులు

మిగతా 2లో

## మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి

- ఏటా రూ. 20వేల కోట్ల వడ్డీలేని రుణాలు
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

## ఆరునెలల్లో ఉపాధ్యాయ పోస్టుల భర్తీ



- మెగా డీఎస్సీని పారదర్శకంగా నిర్వహిస్తాం
- 6,347పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటించాం
- ఉపాధ్యాయులు చదువు మాత్రమే చెప్పాలి
- ఆంధ్రా మోడల్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ రూపొందిస్తున్నాం
- పిల్లలను పిడుగులను తయారు చేసే బాధ్యత నాదే
- కేజీ టూ పీజీ కరికులం మారుస్తున్నాం
- దువుతో పాటు నైతిక విలువలు చాలా ముఖ్యం
- మహిళల్ని గౌరవించడం చిన్న వయస్సులోనే నేర్పించాలి
- ముందు సమాజం లో మార్పు రావాలి
- మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్‌లో మంత్రి లోకేష్




# తెలంగాణలో మార్పు భాజపాతోనే సాధ్యం

మహారాష్ట్రలోనూ ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిందని.. తెలంగాణలోనూ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. హైదరాబాద్ సరూర్‌నగర్‌లో నిర్వహించిన భాజపా బహిరంగ సభలో నడ్డా ప్రసంగించారు.'కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేస్తోంది. ప్రాంతీయ పార్టీలపై ఆధారపడిన పార్టీ కాంగ్రెస్. భాజపాతో నేరుగా తలపడ్డ ఏ రాష్ట్రంలోనూ కాంగ్రెస్ గెలవలేదు. రేవంత్ ప్రభుత్వం ఏడాది పాలనలో అన్ని వర్గాలను మోసం చేసింది. ఆటో డ్రైవర్లకు రూ.12వేలు ఇస్తామని మోసం చేసింది. ఎన్నికల సమయంలో మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చింది. రూ.15వేల రైతు భరోసా ఇవ్వలేదు. రైతు కూలీలకు రూ.12వేలు ఇస్తామని మాట తప్పింది. ప్రతి మహిళకు రూ.2,500 ఇస్తామని ఇవ్వలేదు. షాదీ ముబారక్ ద్వారా రూ.లక్ష నగదు, తులం బంగారం ఇస్తమని దగా చేసింది' అని విమర్శించారు. కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌తో పాటు భాజపా ఎంపీలు, ఎమ్మెల్యేలు, పార్టీ నేతలు సభలో పాల్గొన్నారు.



# కేసీఆర్ ఏనాడైనా ప్రతిపక్ష పాత్రను పోషించారా?

(మొదటి పేజీ తరువాయి)

సంక్రాంతి తర్వాత రైతు భరోసా నిధులు వేస్తామని... రైతుల ఖాతాల్లో డబ్బులు పడుతుంటే బీఆర్ఎస్ నేతల గుండెలు లబ్‌డబ్ అంటూ కొట్టుకోవాలన్నారు. రైతులు సన్నాలు పండించాలని విజ్ఞప్తి చేశారు. ఎయిర్ పోర్టుకు కూతవేటు దూరంలో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. మూసీ ప్రక్షాళన చేస్తానంటే బీఆర్ఎస్ నాయకులు వద్దంటున్నారని, కానీ అనుభవం కలిగిన కేసీఆర్ ఈ అంశంపై తన వైఖరిని చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రక్షాళన వద్దంటే బొంద పెడతారని హెచ్చరించారు. బీజేపీ నేతలు కిషన్ రెడ్డి, ఈటల రాజేందర్‌కు తాను ఒక్కటే మాట చెబుతున్నానని, మీరు మారాలని, ఆలోచన చేయాలని సూచించారు. ఆ దొంగల దోస్తీ చేస్తే... ఆ దొంగల మాటలు పట్టుకుంటే మీరు కూడా అలాగే తయారవుతారన్నారు. మీరు దొంగల బండి ఎక్కితే మీపై ఉన్న గౌరవం కూడా పోతుందన్నారు. ఏడాది పాలనలోనే తాము రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేశామని, ప్రధాని మోదీ కానీ, కేసీఆర్ కానీ అలా చేశారా? అని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమంలో నల్గొండ పాత్ర మరువలేనిదన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఆత్మబలిదానం చేసుకున్న శ్రీకాంతచారి నల్గొండ జిల్లాకు చెందిన వాడేనన్నారు. నల్గొండలో అడుగుపెట్టినప్పుడు సాయుధ రైతాంగ పోరాటం గుర్తుకువస్తుందన్నారు. నల్గొండలో కృష్ణాజలాలు ప్రవహిస్తే ఫ్లోరైడ్ సమస్య తీరుతుందని ప్రజలు భావించారన్నారు. కాంగ్రెస్ హయాంలో ప్రారంభించిన ప్రాజెక్టులు కేసీఆర్ హయాంలో నిలిచిపోయాయని విమర్శించారు. ఉమ్మడి ఏపీ పాలనలో కంటే కేసీఆర్ పాలనలోనే నల్గొండకు ఎక్కువ అన్యాయం జరిగిందని మండిపడ్డారు. నల్గొండకు కృష్ణా జలాలు తీసుకొచ్చి నేలను సస్యశ్యామలం చేస్తామని హామీ ఇచ్చారు. వరి వేస్తే ఉరేసుకున్నట్లేనని కేసీఆర్ గతంలో అన్నారని, కానీ తాము మాత్రం మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్ ఇచ్చామన్నారు. మూడ్రోజుల్లోనే రైతులకు ధాన్యం డబ్బులు చెల్లిస్తున్నట్లు చెప్పారు. అత్యధిక ధాన్యాన్ని ఉత్పత్తి చేసి తెలంగాణ రికార్డ్ సృష్టించిందన్నారు. నల్గొండ జిల్లా భూముల్ని తడిపేందుకు కృష్ణమ్మ బిరబిరా తరలివచ్చే తరుణం ఆసన్నమైంది. 17 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత.. నార్కట్‌పల్లిలోని బ్రాహ్మణ వెల్లెంల ఉదయ సముద్రం ఎత్తిపోతల పథకం ప్రారంభానికి సిద్ధమైంది. నల్గొండ జిల్లాలోని 4 నియోజకవర్గాల్లో లక్ష ఎకరాలకు సాగునీరందించే ఈ ప్రాజెక్టని.. సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా యాదాద్రి థర్మల్ స్టేషన్ లోని 800 మెగా వాట్ల యూనిట్ -2 ను ప్రారంభించి జాతికి అంకితం ఇచ్చారు. ఈ నేపథ్యంలో అక్కడి ఫోటో ప్రదర్శనను తిలకించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం రేవంత్ భట్టి విక్రమార్క, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, ఎంపీ రఘువీర్ రెడ్డి, విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నరు. నల్గొండ, నకిరేకల్, మునుగోడు, తుంగతుర్తి నియోజకవర్గాల్లోని లక్ష ఎకరాలకు సాగు నీరందించడమే కాదు.. 107 గ్రామాలకు తాగునీరందించే ఈ ప్రాజెక్ట్‌కి.. ఇప్పటికే ట్రయల్ రన్ పూర్తయింది. 2 మోటార్ల ద్వారా రిజర్వాయర్‌లో 70 శాతం నీటిని నింపారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రాజెక్టని ప్రారంభించడంతో పాటు రిజర్వాయర్ దగ్గర ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా 500 కోట్ల వ్యయంతో కాలువ పనులు, మిగిలిన పెండింగ్ పనులు పూర్తి చేయనున్నట్లు.. ఇప్పటికే మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. నల్గొండ శివారులోని పానగల్‌లో ఉన్న ఉదయసముద్రం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి.. 0.3 టీఎంసీల సామర్థ్యంతో ఉన్న బ్రాహ్మణవెల్లెం రిజర్వాయర్‌లో నీటిని నింపుతారు. పానగల్ నుంచి 7 కిలోమీటర్ల ఓపెన్ కాలువ, కట్టంగూరు మండలంలోని పిట్టంపల్లి దగ్గరున్న సొరంగ మార్గం నుంచి నీటిని తరలిస్తారు. బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్ట్ నుంచి కుడి, ఎడమ కాలువలు తవ్వి.. నల్గొండ, మునుగోడు, నకిరేకల్, తుంగతుర్తి నియోజకవర్గాల్లో.. లక్ష ఎకరాలకు సాగు నీరు అందిస్తారు. సుమారు 7 వందల కోట్ల అంచనా వ్యయంలో.. దాదాపు 484 కోట్లు ప్రాజెక్ట్ నిర్మాణానికి, మిగిలిన మొత్తాన్ని భూసేకరణకు కేటాయించారు.



# మీ పోరాటానికి అండగా ఉంటాం

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** వికారాబాద్ జిల్లాలోని లగచర్ల భూసేకరణ బాధితులు భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని తెలంగాణ భవన్లో కలిసి, తాము ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. తనను కలిసిన ఫార్మా సిటీ భూ సేకరణ బాధితుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పోరాటంలో వారికి అండగా ఉంటామని కేటీఆర్ భరోసా ఇచ్చారు. ప్రభుత్వం వేధింపులను మానుకొని బాధితుల డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. లగచర్లలో భూసేకరణ రద్దు అయ్యేదాకా తమ పార్టీ ప్రజల పక్షాన నిలబడుతుందని, ఈ పోరాటం కొనసాగుతుందని కేటీఆర్ వారికి స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజన భూసేకరణ బాధితులపై అన్యాయంగా పెట్టిన కేసులన్నింటినీ భేషరతుగా వెనక్కి తీసుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. పోలీసుల ద్వారా బాధిత కుటుంబాలను వేధించడం మానుకోవాలన్నారు. ప్రజలకు అండగా ఉండాల్సిన రాష్ట్ర ప్రభుత్వం ఇలా చేయడం తగదన్నారు. వికారాబాద్ జిల్లా ఎస్పీకి ఫోన్ చేసిన మాట్లాడిన కేటీఆర్, బాధితులపై పెట్టిన అక్రమ కేసుల పేరుతో పోలీసు వేధింపులను నిలిపివేయాలని కోరారు.అసెంబ్లీ సమావేశాల్లో లగచర్ల భూ సేకరణ బాధితుల డిమాండ్లను లేవనెత్తుతామని కేటీఆర్ తెలిపారు. భూముల కోసం న్యాయమైన పోరాటం చేస్తున్న బాధితులపై అక్రమ కేసులు పెట్టడం దారుణమన్నారు. గిరిజనులు, పేద రైతుల హక్కుల పరిరక్షణ కోసం బీఆర్ఎస్ బాధితుల తరఫున నిలబడుతుందని స్పష్టం చేశారు. లగచర్ల బాధితులు చేసిన పోరాటంకు తలవంచి ప్రభుత్వం దిగి వచ్చిందని, నోటిఫికేషన్ రద్దు చేసుకుందన్నారు. కానీ మరోసారి అవే భూములను పారిశ్రామిక కారిడార్ పేరుతో సేకరించడం మానుకోవాలని, నోటిఫికేషన్‌ను పూర్తిగా రద్దు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ప్రజల అభ్యర్థనల మేరకు ప్రభుత్వం ఇకనైనా నోటిఫికేషన్‌ను ఉపసంహరించుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజన భూములను వదిలి, సీఎం రేవంత్ రెడ్డి కుటుంబానికి చెందిన వెల్దండలో ఉన్న 500 ఎకరాల భూములను సేకరించి ఫార్మా పరిశ్రమల కోసం ఉపయోగించాలని కేటీఆర్ సూచించారు. గిరిజనుల భూములు గుంజుకోవడం రేవంత్ రెడ్డి సర్కార్ దుర్మార్గానికి నిదర్శనమని మండిపడ్డారు. జైల్లో ఉన్న బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి వంటి వారి తరపున, అక్రమంగా కేసులతో జైల్లో ఉన్న బాధితుల తరపున, న్యాయపోరాటానికి బీఆర్ఎస్ అండగా ఉంటుందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం లగచర్లలో ఫార్మాసిటీ కోసం భూముల సేకరణ మొదలుపెట్టింది. ఈ క్రమంలో లగచర్లకు వచ్చిన వికారాబాద్ జిల్లా కలెక్టర్, పోలీస్ ఉన్నతాధికారులపై ప్లాన్ ప్రకారం దాడి జరిగింది. వారి వాహనాలపై రాళ్లతో దాడి చేసి అద్దాలు ధ్వంసం చేశారు. ఈ క్రమంలో కేసు నమోదు చేసిన పోలీసులు మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని, మరికొందర్ని అరెస్ట్ చేసి దర్యాప్తు చేపట్టింది. నిందితులు సంగారెడ్డి జైలులో ఉన్నారు. రైతులు ధర్నాలు, ఆందోళన చేయడంతో వెనక్కి తగ్గిన ప్రభుత్వం ఫార్మా సిటీ నోటిఫికేషన్ రద్దు చేసింది. అక్కడ ఇండస్ట్రీయల్ కారిడార్ వస్తుందని, ఫార్మా సిటీ కాదని మరో కొత్త నోటిఫికేషన్ ఇవ్వడంతో రైతుల పరిస్థితి మళ్లీ మొదటికొచ్చింది.



# ఆరునెలల్లో ఉపాధ్యాయ పోస్టుల భర్తీ

**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** అధికారంలోకి వచ్చిన వెంటనే 16,347పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటించామని మంత్రి లోకేశ్ అన్నారు. ఆరునెలల్లో ఉపాధ్యాయ పోస్టుల భర్తీ ప్రక్రియ పూర్తిచేస్తామన్నారు. ఈ క్రమంలో మెగా డీఎస్సీని పారదర్శకంగా నిర్వహించబోతున్నామని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. మెగా పేరెంట్స్ - టీచర్స్ మీటింగ్ చూస్తుంటే సంక్రాంతి పండుగ ముందే వచ్చినట్టుగా ఉందని అన్నారు. మెగా పేరెంట్స్ %-% టీచర్స్ మీటింగ్ లో భాగంగా బాపట్ల మున్సిపల్ హైస్కూలులో జరిగిన కార్యక్రమానికి మంత్రి లోకేశ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ..."మిమ్మల్ని చూసిన తరువాత నాకు నా స్కూల్ డేస్ గుర్తు వచ్చాయి. చిన్నప్పుడు మా స్కూల్ లో పేరెంట్స్ - టీచర్స్ మీటింగ్ జరిగితే మా అమ్మ వచ్చేవారు. మా నాన్న అప్పటికే రాష్టానికి టీచర్ కాబట్టి నా స్కూల్ కు రావడానికి ఆయనకి టైం ఉండేది కాదు. పిల్లల్లో నాకు దేవుడు కనిపిస్తాడు. పిల్లలంతా నా కొడుకు దేవాన్ష్ లాగే అనిపిస్తారు. మా వాడు హైదరాబాద్ లో నేను అమరావతి. వాడితో ఆడుకోవడం కూడా కుదరడం లేదు.ఎంత ఒత్తిడిలో ఉన్నా...ఎన్ని పనులు ఉన్నా..పిల్లలు కనిపిస్తే నేను ఆగిపోతాను. సరదాగా కాసేపు వాళ్లతో ఆడుకుంటాను. పిల్లల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దే విద్యాశాఖ మంత్రిని కావడం నా అదృష్టం. ఏ వృత్తి చేపట్టిన వారైనా వారిని తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే. ఉపాధ్యాయులంటే నాకు ఎంతో గౌరవం. జాతిపిత మహాత్మాగాంధీజీ చెప్పినట్లు విద్య ద్వారానే సామాజిక మార్పు సాధ్యమవుతుందని మా ప్రభుత్వం బలంగా నమ్ముతోంది. సీఎం చంద్రబాబు విజనరీ ఆలోచనలతో మన విద్యా వ్యవస్థ దేశానికే ఆదర్శంగా ఉండేలా ఆంధ్ర మోడల్ తీసుకొస్తున్నాం"అన్నారు.మెగా పీటీఎం ద్వారా ప్రభుత్వ పాఠశాలలు, టీచర్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు మధ్య బంధం బలపడుతుందని మంత్రి లోకేశ్ అన్నారు. ఒక వ్యవస్థ బాగుపడాలంటే...అందులో అందరూ భాగస్వామ్యం అవ్వాలన్నారు. విద్యా వ్యవస్థ ఆదర్శంగా ఉండాలంటే సమాజ భాగస్వామ్యం తప్పనిసరి అని సీఎం చెప్పారన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాలు, సూచనలతో బడి భవిష్యత్తు కోసం చదివే పిల్లలు-వారి తల్లిదండ్రులు, చదువు చెప్పే ఉపాధ్యాయులు-గైడ్ చేసే హెడ్మాస్టర్లు, పాఠశాల యాజమాన్య కమిటీలు, దాతలు, పూర్వ విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇదే లక్ష్యంతో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం రాష్ట్రమంతా ఒకేరోజున పండగ వాతావరణంలో నిర్వహించుకుంటున్నామన్నారు.'



## తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుపై వివాదం

(మొదటి పేజీ తరువాయి)

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ తల్లి విగ్రహ వివాదం ముదురుతూనే ఉంది. బతుకమ్మ లేకుండా తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించిన కాంగ్రెస్ ప్రభుత్వంపై మేధావులు గళం విప్పుతున్నారు. రేవంత్ రెడ్డి చర్యను తీవ్రంగా ఖండిస్తున్నారు. నూతన తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుపై ప్రముఖ రచయిత జూలూరి గౌరీ శంకర్ హైకోర్టును ఆశ్రయించారు. డిసెంబర్ 9న సచివాలయం వద్ద తెలంగాణ తల్లి విగ్రహ ప్రతిష్టను ఆపాలని పిటిషన్ దాఖలు చేశారు. తెలంగాణ తల్లి విగ్రహంలో మార్పులను తెలంగాణ ప్రజలు, మేధావులు, రచయితలు,కవులు, కళాకారులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. విగ్రహంలో మార్పులు అంటే తెలంగాణ అస్తిత్వం జరుగుతున్న దాడిగా తెలంగాణ సమాజం భావిస్తుంది. తెలంగాణ తల్లి విగ్రహం రూపం మార్చడంతో రాష్ట్ర ప్రజల మనోభావాలు దెబ్బతింటాయని పిటిషనర్ పేర్కొన్నారు. ఈ పిల్ ప్రస్తుతం హైకోర్టు రిజిస్ట్రీ పరిశీలనలో ఉన్నట్టు తెలుస్తోంది. ఈనెల 9న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సచివాలయం ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారని తెలిసిందే. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రకటన చేసిన రోజు, కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ పుట్టినరోజు కావడంతో ఆ సందర్భాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించాలని నిర్ణయించింది. అచ్చమైన తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా మన తెలంగాణ తల్లి విగ్రహం ఉందని రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు, కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. కాగా, రాష్ట్ర సంస్కృతికి అద్దం పట్టే బతుకమ్మ పండుగను సూచించే పాత విగ్రహాన్ని మార్చి, కాంగ్రెస్ తల్లి విగ్రహం పెడుతున్నట్లుగా ఉందని బీఆర్ఎస్ నేతలు మండిపడుతున్నారు. అచ్చమైన తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా తెలంగాణ తల్లి విగ్రహం ఉంది. అందులో మీరు ఈ లక్షణాలు గుర్తించాలి 1. తెలంగాణ ఆడబిడ్డల కట్టు, బొట్టు ఉట్టిపడేలా ప్రసన్న వదనంతో ఉండే నిండు రూపం. 2. చూడగానే తెలంగాణ తల్లి మన ఇంటి ఆడబిడ్డ అవతారం ఎత్తినట్లుగా కనిపించే ముఖం. 3. మెడలో బంగారు తీగ - ఎన్ని ఆభరణాలున్నా, తెలంగాణ ఆడబిడ్డలు మెడలో ఈ తీగను తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబంగా, ఎంతో ఇష్టంగా ధరిస్తారు. 4. కుడి చేతితో తెలంగాణ ప్రజలకు అభయహస్తం చూపుతూ, ఎడమ చేతిలో తెలంగాణలో పండించే ముఖ్యమైన పంటలను ధరించి, రాష్ట్రంలో వ్యవసాయానికి గల ప్రాముఖ్యతను చాటి చెబుతుంది. తెలంగాణ గ్రామీణ జీవన విధాన ప్రాముఖ్యతను, రాష్ట్ర ఆర్థిక ప్రగతికి మూల స్తంభమైన వ్యవసాయంలో ఆడబిడ్డల ప్రాముఖ్యతను చాటుతోంది 6. వస్త్రధారణలోని ఆకుపచ్చని రంగు పచ్చని పంటలను, ఎరుపు రంగు చాకలి ఐలమ్మలాంటి తెలంగాణ ధీర వనితల పోరాటానికి సంకేతం. 7. తెలంగాణ తల్లిని బిడ్డలందరూ తమ గుండెల్లో పెట్టుకొని చూసుకుంటున్నట్లుగా తెలిపే విగ్రహ పీఠం. 8. విగ్రహ పీఠంలో, తెలంగాణ తల్లికి దాస్య విముక్తి కల్పించిన తెలంగాణ బిడ్డల పోరాటాలకు ప్రతీకగా బిగిసిన పిడికిళ్లు. 9. రాష్ట్రంలోని సబ్బండ వర్గాలకు ప్రతిరూపంగా తెలంగాణ తల్లి విగ్రహం.

## కూటమికి సారథ్యం వహిస్తా

(మొదటి పేజీ తరువాయి)

భాగస్వామ్య పక్షాలు కోరితే ఇండియా కూటమికి సారథ్యం వహించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఓ జాతీయ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మమతా బెనర్జీ పేర్కొనటంతో చర్చ మొదలైంది. ఇండియా కూటమిని తానే ఏర్పాటు చేశానన్న దీదీ దాన్ని సరిగ్గా నిర్వహించాల్సిన బాధ్యత సారథి స్థానంలో ఉన్న వారిపై ఉందన్నారు.కాంగ్రెస్ సరైన ప్రదర్శన చేయకపోతే తానేం చేయలేనంటూ హరియాణా, మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలను దృష్టిలో ఉంచుకొని మమతా బెనర్జీ అన్నారు. బంగాల్ సీఎం వ్యాఖ్యలపై కాంగ్రెస్ తీవ్రంగా స్పందించింది. జాతీయస్థాయి బాధ్యతలకు సంబంధించి మమతాబెనర్జీ సామర్థ్యాన్ని ప్రశ్నించింది. బంగాల్‌లో వరుసగా 3సార్లు అధికారం చేపట్టినప్పటికీ దేశవ్యాప్తంగా టీఎంసీని విస్తరించేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించలేదని గుర్తుచేసింది. బంగాల్‌ను దాటి పార్టీని విస్తరించలేని సీఎం జాతీయస్థాయి నాయకత్వ బాధ్యతలు చేపట్టి ఎలా రాణించగలరని కాంగ్రెస్ నేతలు ప్రశ్నించారు. అయితే దీదీ ప్రకటనను కూటమిలోని కీలక పార్టీలైన సమాజ్‌వాదీ పార్టీ, శివసేన ఉద్ధవ్ వర్గాలు సమర్థించాయి. కూటమి బాధ్యతలు మమతకు అప్పగించాలనే విషయంలో తమ పూర్తి మద్దతు ఉంటుందని ప్రకటించాయి. బంగాల్‌లో బీజేపీని ఆమె ఒంటరిగా, ఎంతో సమర్థంగా నిలువరిస్తున్నారని ఎస్?పీ నేతలు ప్రశంసించారు. కూటమిలో మమతాబెనర్జీ ప్రధాన భాగస్వామి కావాలని కోరుకుంటున్నట్లు శివసేన ఉద్ధవ్ వర్గం నేత సంజయ్ రౌత్ తెలిపారు. త్వరలోనే మిత్రపక్షాలతో కలిసి కోల్‌కతాకు వెళ్లి దీదీతో భేటీ కానున్నట్లు చెప్పారు. ఇండియా కూటమి సమావేశం జరిగినప్పుడు ఈ విషయాన్ని ప్రస్తావించనున్నట్లు రౌత్ తెలిపారు.

## మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి

(మొదటి పేజీ తరువాయి)

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని... ఇందులో భాగంగానే ఏటా రూ. 20వేల కోట్ల వడ్డీలేని రుణాలను అందిస్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఐదేళ్లలో రూ.లక్ష కోట్ల మేర రుణాలు మహిళలకు ఇవ్వాలని నిర్దేశించుకున్నామన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనేదే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. పర్యాటక భవన్‌లో తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కామర్స్, ఇండస్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కతో కలిసి భట్టి విక్రమార్క ప్రారంభించారు.సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలకు చెందిన ఔత్సాహిక మహిళా పారిశ్రామికవేత్తలు ఏర్పాటు చేసిన స్టాళ్లు పరిశీలించిన భట్టి.. అద్భుతంగా ఉన్నాయని కొనియాడారు. భవిష్యత్తులో అవి మధ్య, భారీ పరిశ్రమలుగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందన్నారు. గ్రామీణ మహిళల్లోనూ వ్యాపారదక్షత ఉంటుందని.. పర్యావరణానికి హాని కలగకుండా చేసే ఉత్పత్తులను ఆదరించాలని భట్టి కోరారు.

## తెలంగాణను మరోసారి భూప్రకంపనలు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణను మరోసారి భూప్రకంపనలు వణికించాయి. మహబూబ్‌నగర్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో శనివారం మధ్యాహ్నం 1.22 గంటల ప్రాంతంలో కొద్ది సెకండ్ల పాటు భూమి కంపించింది. రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 3.0గా నమోదైనట్లు అధికారులు తెలిపారు. కౌకుంట్ల మండలం దాసరిపల్లి సమీపంలో భూకంప కేంద్రాన్ని గుర్తించారు. దీని ప్రభావంతో కృష్ణ పరివాహక ప్రాంతంలో, జూరాల ప్రాజెక్టుకు ఎగువ, దిగువన ప్రాంతాల్లో భూప్రకంపలు వచ్చాయి. మూడు రోజుల కిందట కూడా తెలుగు రాష్ట్రాల్లో భూప్రకంనపలు సంచలనం సృష్టించాయి. రిక్టర్ స్కేలుపై 5.3 తీవ్రతతో గోదావరి పరివాహక ప్రాంతాల్లో వచ్చిన ఈ భూకంపం కారణంగా తెలంగాణలోని హైదరాబాద్, హనుమకొండ, వరంగల్, కరీంనగర్, సిద్దిపేట, నల్గొండ, కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో ఏడు సెకండ్ల దాకా భూ ప్రకంపనలు వచ్చాయి. తెలంగాణలోని ములుగు జిల్లా మేడారంలో భూకంపం కేంద్రాన్ని గుర్తించారు. భూకంపం కేంద్రానికి చుట్టూ 232 కిలోమీటర్ల పరిధిలో దాని ప్రభావం కనిపించినట్టు పేర్కొన్నారు. తెలంగాణతోపాటు ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్‌లో ప్రకంపనలు చోటుచేసుకున్నాయని తెలిపారు. ఇంతకుముందు 2018లో చివరిసారిగా తెలంగాణలో భూమి కంపించింది. కాగా 5 కన్నా అధిక తీవ్రతతో దక్షిణ భారతంలో భూమి కంపించడం 55 ఏండ్ల తరువాత అదే మొదటిసారి. భూకంపాలు సంభవించే ప్రాంతాలను, వాటి తీవ్రత దృష్ట్యా జోన్2, జోన్-3, జోన్-4, జోన్-5గా నాలుగు జోన్లుగా విభజించారు. జోన్-5 అత్యంత భూకంప క్రియాశీల ప్రాంతం. అతితక్కువ తీవ్రత కలిగిన ప్రాంతం జోన్-2. ప్రస్తుతం తెలంగాణ అతి తక్కువ స్థాయి భూకంపాలు సంభవించే జోన్-2లో ఉంది. గోదావరి పరివాహక ప్రాంతంలో ఫాల్ట్ జోన్ ఉంది. ఇది భూకంపానికి కారణమవుతుంది. ఫాల్ట్ జోన్ అంటే భూమి అంతర్భాగంలో రెండు బ్లాకులు ఒకదానితో ఒకటి అకాస్మాత్తుగా జారిపోయే ప్రదేశం. ఒక్కోసారి అంతర్భాగంలో సర్దుబాటుల కారణంగా విడుదలయ్యే అపారమైన శక్తి భూకంపాలుగా వస్తుంది. గోదావరి బేసిన్‌లో పలు చోట్ల పగుళ్లు, లోపాటు ఉన్నట్లు భూకంప శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

## దామరచర్లను ఆధీనంలోకి తీసుకున్న పోలీసులు

### బీఆర్ఎస్ నాయకుల అరెస్టు

**నల్లగొండ, (క్రైమ్ మిర్రర్):** సీఎం రేవంత్ నల్లగొండ జిల్లా దామరచర్లలో నిర్మించిన యాదాద్రి విద్యుత్ కేంద్రంతోపాటు పలు ప్రాజెక్టులను ప్రారంభించనున్నారు. ఇప్పటికే దామరచర్లను పూర్తిగా ఆదీనంలోకి తీసుకున్న పోలీసులు జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టు చేస్తున్నారు. శనివారం తెల్లవారుజాము నుంచే అరెస్టుల పర్వం మొదలైంది. నల్లగొండ మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, నకిరేకల్, మిర్యాలగూడ ఎమ్మెల్యేలు చిరుమర్తి లింగయ్య, నల్లమోతు భాస్కర్ రావును హౌస్ అరెస్టు చేశారు. అదేవిధంగా నల్లగొండ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డితోపాటు పలువురు పట్టణ పార్టీ నాయకులను అదుపులోకి తీసుకున్నారు. కనగల్ మాజీ ఎంపీపీ కరీం పాషా, తిప్పర్తి, మాడ్గులపల్లి మండలాల్లో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులను అరెస్టు చేసి ఆయా పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఇక మిర్యాలగూడ, నార్కట్‌పల్లి, చిట్యాల మండలాల్లో కూడా బీఆర్ఎస్ లీడర్లను మందుస్తుగా అదుపులోకి తీసుకున్నారు. దీంతో పోలీసుల తీరుపై బీఆర్ఎస్ నాయకులు మండిపడుతున్నారు. తామేం తప్పు చేశామని అరెస్టు చేస్తున్నారని ప్రశ్నిస్తున్నారు.

## భూదాన్ పోచంపల్లి రోడ్డు ప్రమాదం

### ఐదుగురు యువకులు జలసమాధి



**భువనగిరి, (క్రైమ్ మిర్రర్):** చెరువులోకి కారు దూసుకెళ్లడంతో ఐదుగురు యువకులు మృతి చెందిన సంఘటన భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలంలో శనివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. మరొకరు సురక్షితంగా బయటపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను వెలికి తీశారు. మృతులను వంశీగౌడ్, దినేశ్, హర్ష, బాలు, వినయ్‌గౌడ్‌గా గుర్తించారు. వారంతా 22 నుంచి 25 ఏండ్ల మధ్య వయస్కులేనని వెల్లడించారు. ప్రమాద సమయంలో కారులో ఆరుగురు ఉన్నారని తెలిపారు. మణికంఠ అనే యువకుడు క్షేమంగా ఉన్నాడని పేర్కొన్నారు. వారంతా హైదరాబాద్ హయత్‌నగర్ ఆర్టీసీ కాలనీకి చెందినవారని తెలిపారు. ఎల్బీనగర్ నుంచి పోచంపల్లి వెళుతుండగా జలాల్‌పూర్ వద్ద ప్రమాదకరంగా ఉన్న మూలమలుపు వద్ద అదుపుతప్పిన కారు చెరువులోకి దూసుకెళ్లిందన్నారు. మృతదేహాలను భువనగిరి దవాఖానకు తరలించారు. వంశి డ్రైవింగ్ చేస్తున్నాడని, ఉదయం 4.30 గంటలకు ప్రమాదం జరిగిందని మణికంఠ వెల్లడించారు. ప్రమాద సమయంలో కారు వేగంగా ఉందని, కారు రెండు పల్టీలు కొట్టి చెరువులో పడిందన్నారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## హయత్‌నగర్‌లో అంబులెన్స్ చోరీ



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** హైదరాబాద్ శివార్లలోని హయత్‌నగర్‌లో 108 అంబులెన్స్ చోరీ చేసి ఓ దొంగ హల్‌చల్ చేశాడు. హయత్‌నగర్‌లోని ఓ దవాఖాన వద్ద ఆపి ఉన్న 108 అంబులెన్స్‌ను చోరీ చేసి పరారయ్యాడో దొంగ. అప్రమత్తమైన పోలీసులు అతడిని పట్టుకునేందుకు రంగంలోకి దిగారు. దీంతో అంబులెన్స్ సైరన్ మోగిస్తూ అతివేగంతో విజయవాడ వైపు పరారయ్యాడు. ఈ క్రమంలో చిట్యాల వద్ద పట్టుకునేందుకు ప్రయత్నించగా ఏఎస్ జాన్ రెడ్డి వ్యక్తిని ఢీకొట్టి పారిపోయాడు. అనంతరం కేతేపల్లి మండలం కోర్లపహాడ్ టోల్‌గేట్ వద్ద గేటును ఢీకొట్టి వేగంగా దూసుకెళ్లాడు. అయితే సూర్యాపేట మండలం టేకుమట్ల వద్ద రోడ్డుపై లారీలు అడ్డంగా పెట్టిన పోలీసులు.. చివరికి దొంగను పట్టుకున్నారు. నిందితుడిపై గతంలో పలు చోరీ కేసులు ఉన్నట్టు గుర్తించారు. కాగా, జాన్‌రెడ్డి తీవ్రంగా గాయపడటంతో చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించారు.

# నిజాంసాగర్ పర్యాటకానికి పూర్వ వైభవం

### 10 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తిని పునరుద్ధరించేందుకు చర్యలు

### పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



**కామారెడ్డి, (క్రైమ్ మిర్రర్):** నిజాంసాగర్ పర్యాటకానికి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. పర్యాటక ప్రమోషన్‌లో భాగంగా ప్రాజెక్టు ను సందర్శించారు. నిజాంసాగర్‌లో ప్రాచీన కట్టడాలైన గోల్‌బంగ్లా, గుల్‌గస్త్ బంగ్లా, వీఐపీ గార్డెన్, స్విమ్మింగ్ పూల్, తదితర కట్టడాలను జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావుతో కలిసి పరిశీలించారు. పర్యాటక అభివృద్ధికి ఉన్న అవకాశాలను సంబంధిత అధికారులతో చర్చించారు. నిజాంసాగర్ జాలాశాయంతో పాటు పరిసరాల ప్రాంతాల అభివృద్ధికి 12 ఎకరాల స్థలాన్ని పర్యాటక అభివృద్ధి సంస్థకు రెవెన్యూ శాఖ అప్పగించినట్లు అధికారులు మంత్రికి వివరించారు. ప్రాజెక్టు సందర్శనకు వచ్చే పర్యాటకులకు జలాశయంలో ఆహ్లాదం కోసం బోటింగ్, డ్యాం దిగువన కాటేజీలు, ఉద్యానవనం, చిన్న పిల్లల పార్కు తదితర సౌకర్యాలు అందుబాటులో తీసుకువచ్చేందుకు ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు.

అనంతరం నిజాజంసాగర్ హైడ్రో పవర్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాల వర ప్రదాయిని నిజాంసాగర్ ప్రాజెక్టు పర్యాటక ప్రదేశాలు అద్భుతంగా ఉందని, వందేండ్లు గడిచినా చెక్కుచెదరలేదని అన్నారు. మూడు కాలాలు ఎప్పుడూ నిండుకుండలా ఉన్న నిజాంసాగర్ జలాశయం పర్యాటక అభివృద్ధికి అపారమైన అవకాశాలు ఉన్నాయని తెలిపారు ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యంతో (పీపీపీ) ఈ ప్రాంతాన్ని పర్యాటకంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. తెలంగాణలో ఉన్న పర్యాటక ప్రదేశాలను అభివృద్ధి చేసేందుకు త్వరలోనే నూతన పర్యాటక పాలసీ అమల్లోకి తెస్తామని వెల్లడించారు. నిజాంసాగర్ హైడ్రో పవర్ స్టేషన్‌లో 10 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తిని పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటామని, త్వరలోనే డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్కతో చర్చించి, దీన్ని పూర్తిగా ఆధునీకరిస్తామని పేర్కొన్నారు.



## సిఎంను కలిసిన చక్రపాణి, దిల్ రాజు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డా. బి.ఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వీసీగా నియమితులైన ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి మర్యాదపూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా తనను విసిగా నియమించినందుకు కృతజ్ఒతలు తెలిపారు. అలాగే సిఎం రేంవత్ కూడా చక్రపాణిని అభినందించారు. ఇకపోతే ఇండియన్ ఎయిర్ ఫోర్స్ గ్రూప్ కెప్టెన్ అజయ్ దాశరథి టీమ్, తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ గా నియమితులైన దిల్ రాజు తదితరులు కూడా సిఎం రేవంత్‌ను కలిశారు. తనను ఎఫ్‌డిసి ఛైర్మన్‌గా నియిమించినందుకు దిల్ రాజు కృతజ్ఞతలు తెలిపారు. సిఎం దిల్‌రాజును అభినందించారు.

## ప్రజాపాలన విజయోత్సవాలు

### పివి మార్గ్‌లో ఫుడ్ ఫెస్టివల్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా పి.వి .నర్సింహ-రావు మార్గ్ లో నరగంలోని ప్రముఖ హుటల్స్ ఫుడ్ స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నాయి. ఇవి 9 తేది వరకు కొనసగుతాయి. హైదరాబాద్ , మొగలాయి, తెలంగాణా, ఆంధ్ర వంటకాలతో పాటు బేకరిఐటమ్స్ ఐస్ క్రిమ్ పార్లర్లను విజయోత్సవాల్లో పాల్గోనే సందర్శకుల సౌకర్యార్థం వందకు పైగా స్టాళ్లను అందుబాటులొకి తెచ్చారు. అంతర్జాతీయంగా పేరోందిన హైద్రాబాదీ దమ్ బిర్యాని తోపాటు మొగలాయి, జఫ్రాని బిర్యాని పర్యాటకులకు అందిచేదుంకు ప్రముఖ హోటళ్ళయిన ప్యారెడైజ్, పిస్తా హౌజ్, షాదాబ్,దేమియా కబాబ్ తదితర హోటళ్లు తమ బ్రాండ్ స్టాల్స్ ను ఏర్పాటు చేశారు.

# తుమ్మల వ్యాఖ్యలపై కేటీఆర్ మండిపాటు

### అన్నదాతల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే ఊరుకోం : మాజీ మంత్రి కేటీఆర్



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** డబ్బులు వచ్చే వ్యవసాయం చేయాలే తప్ప.. అడుక్కుతినే బతుకు వద్దంటూ రైతులను ఉద్దేశించి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నదాతల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసి, రైతును రహదారులపైకి లాగిన మీరా రైతుల గురించి మాట్లాడేదని మండిపడ్డారు. రైతుభరోసాకు ఎగనామం పెట్టి, రుణమాఫీ పేరుతో కనికట్టు చేసిన మీరా రైతుల గురించి మాట్లాడేదంటూ ధ్వజమెత్తారు. రైతులు ఎప్పుడూ ఆశపడతారు తప్ప అడుక్కోరని చెప్పారు. వారికి సమయం రాకపోదని, మీకు తగిన గుణపాఠం చెప్పకపోరంటూ ఎక్స్ వేదికగా విమర్శించారు. 'రైతే రాజు నినాదం కాదు కేసీఆర్ ప్రభుత్వ విధానం. అడగకుండానే రైతుబంధు.. అడగకుండానే రైతుబీమా.. అడగకుండానే సాగునీళ్లు.. అడగకుండానే ఉచితంగా 24 గంటల కరంటు.. అడగకుండానే 100 శాతం పంటల కొనుగోళ్లు. దశాబ్దాల కాంగ్రెస్ పాలనతో వ్యవసాయ రంగం వెన్నువిరిగి, బతుకుదెరువు కోసం వలసబాట పట్టిన అన్నదాతలలో ఆత్మవిశ్వాసం నింపి వ్యవసాయం దండగ కాదు పండగ అని చాటిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిది. కరోనా విపత్తులోనూ కర్షకులకు బాసటగా నిలిచిన చరిత్ర కేసీఆర్ గారిది. ప్రతి ఊరికీ వెళ్లి పంటలు కొనుగోలు చేసిన ఘనత కేసీఆర్ గారిది. రైతుబంధును రాజకీయం చేసి, రైతుభరోసా అంటూ భ్రమలు కల్పించి, రైతుభీమాను మాయం చేసి, 24 గంటల ఉచిత విద్యుత్తును ప్రశ్నార్థకం చేసి.. పంటల కొనుగోళ్లకు పాతరవేసి సాగునీళ్లను సాగనంపి.. అన్నదాతల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసి రైతును రహదారుల పైకి లాగిన మీరా.. రైతుల గురించి మాట్లాడేది! రైతుభరోసాకు ఎగనామం పెట్టి, రుణమాఫీ పేరుతో కనికట్టు చేసిన మీరా.. రైతుల గురించి మాట్లాడేది! ఇల్లిల్లూ తిరిగి అబద్దపు హామీలు ఇచ్చి నాడు ఓట్లు అడుక్కున్న చరిత్ర మీది.

## ప్రజాపాలన దినోత్సవాలు

### 9న తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ

### కెసిఆర్‌ను ఆహ్వానించిన మంత్రి పొన్నం



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్రంలో ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. ఈనెల 9న సచివాలయ ఆవరణలో ఏర్పాటు చేయనున్న తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి మాజీ సీఎం కేసీఆర్‌కు ఆహ్వానం అందింది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కలిసి రాష్ట్ర ప్రభుత్వం తరపున బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆహ్వానం అందజేశారు. ముందుగా సిద్దిపేట జిల్లా ఎర్రవల్లి ఫామ్ హౌస్‌కు చేరుకుని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మంత్రి పొన్నం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆహ్వాన పత్రిక ఇచ్చి ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈనెల 9న జరిగే కార్యక్రమానికి తప్పుకుండా రావాలంటూ పిలిచారు. ప్రజాపాలన విజయోత్సవాలు, తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, భారాస అధినేత కేసీఆర్‌ను ప్రభుత్వం ఆహ్వానించింది. హైదరాబాద్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్.. రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను, దిల్‌కుషా అతిథిగృహంలో కిషన్‌రెడ్డిని కలిసి ఉత్సవాలకు రావాల్సిందిగా ఆహ్వానపత్రాలు అందజేశారు. అనంతరం ఎర్రవెల్లికి వెళ్లి మాజీ సీఎం, భారాస అధినేత కేసీఆర్‌ను ఆహ్వానించారు. మంత్రి వెంట రాష్ట్ర ప్రభుత్వ ప్రొటోకాల్ సలహాదారుడు హర్కర వేణుగోపాల్, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ ఉన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు




## బ్రాహ్మణ వెల్లంల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ఫైలన్ ఆవిష్కరణకు తరలి వెళ్లిన నాంపల్లి కాంగ్రెస్ నాయకులు

**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** మునుగోడు నియోజకవర్గం బ్రాహ్మణ వెల్లంల వద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పైలాన్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. కోమటి రెడ్డి సోదరులు వెంకట్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డి ల ఉక్కు సంకల్పంతో చేసిన పోరాటంతో వారి కళ శనివారం నెరవేరింది. ఈ మహోత్తర కార్యక్రమానికి నాంపల్లి మండల కేంద్రం నుండి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి, సీనియర్ జిల్లా నాయకులు మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య, టౌన్ అధ్యక్షుడు పానుగంటి వెంకటయ్య గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నేతల కొండల యాదవ్, మండల నాయకులు సందీప్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకుడు గాదెపాక నాగరాజు, మండల నాయకులు నాంపల్లి ఆంజనేయులు తదితరులు తరలి వెళ్లారు.

## మంచిరేవులలో పర్యటించిన హైడ్రా కమీషనర్ రంగనాథ్.



**గండిపేట్(క్రైం మిర్రర్):** గండిపేట మండల మణికొండ మున్సిపాలిటీ అల్కాపూర్ టౌన్‌షిప్‌లో అనూహర్ హోమ్స్ నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో నిర్మించిన మార్నింగ్ రాగా గేటెడ్ కమ్యూనిటీని హైడ్రా కమీషనర్ రంగనాథ్ సందర్శించి పరిశీలించారు. మార్నింగ్ రాగ గేటెడ్ కమ్యూనిటీలో రెసిడెన్షియల్ అనుమతులు తీసుకోని కమర్షియల్‌గా వినియోగించడంపై స్థానికుల నుంచి వచ్చిన ఫిర్యాదు మేరకు శనివరాం ఉదయం ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. స్థానిక మున్సిపల్ కమీషణర్‌తో పాటు నివాసితులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులను విచారించారు. రెసిడెన్షియల్ అనుమతులు తీసుకున్న ప్రకారమే నిర్మాణాన్ని ఉంచాలని, ఎలాంటి వ్యాపార లావాదేవీలు జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అక్రమ నిర్మాణాలు, వినియోగంపై తెలంగాణ మున్సిపల్ యాక్ట్ సెక్షన్ 178(2) ప్రకారం హైడ్రాకు సమకూరిన అధికారాల మేరకు తనిఖీలు చేపట్టడం జరుగుతుందన్నారు. గ్రౌండ్ ఫ్లోర్‌ను కమర్షియల్‌గా మార్చిన పక్షంలో నిర్మాణ సామర్థ్యం సరిపోదని సూచించిన అనుమతుల మేరకే ఆ భవన వినియోగం ఉండాలని నిర్వహణదారులకు సూచించారు. రెసిడెన్షియల్ అనుమతులు తీసుకుని కమర్షియల్‌గా మార్చడాన్ని మేము ప్రశ్నిస్తే తమను బెదిరిస్తున్నారని పలువురు నివాసితులు హైడ్రా కమీషనర్‌కు ఫిర్యాదు చేశారు. అనూహర్ హోమ్స్ అనుమతుల పత్రాలను పరిశీలించి చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం మంచిరేవుల మూసీని పరిశీలించారు. మూసీ నది పరివాహకంలో మట్టిపోసిన నిర్మాణ సంస్థలపై హైడ్రా కమీషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మూసీలో వేసిన మట్టిని వెంటనే తొలగించాలని ఆదిత్య, ఎన్‌సీసీ, రాజపుష్ప నిర్మాణ సంస్థలకు ఆదేశాలు జారీ చేశారు. మట్టిని పూర్తిగా తొలగిస్తామని హామీ నిర్మాణ సంస్థలు బదులిచారు. ఈ కార్యక్రమంలో టిపిఓ సంతోష్ సింగ్, పలువురు నివాసితులు పాల్గొన్నారు

## ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రధానమంత్రి చిత్రపటం ఉండాలి

### మోడీ చిత్రపటాన్ని కమిషనర్ కు అందచేసిన రామకృష్ణ రెడ్డి

### ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో మోడీ చిత్రపటాన్ని పెట్టాలని డిమాండ్



**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీజేవైఎం అధ్యక్షుడు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో శనివారం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కు నరేంద్ర మోడీ చిత్రపటం అన్ని ప్రభుత్వ కార్యాలయంలో ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా నరేంద్ర మోడీ చిత్రపటాన్ని కమిషనర్ కు అందజేశారు. ఈ సందర్భంగా రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఉన్నటువంటి అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో నరేంద్ర మోడీ చిత్రపటాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు, అదేవిధంగా రాష్ట్రంలో ప్రతి ఒక్క అభివృద్ధి పనుల్లో కేంద్రం నిధులు ఉంటాయని గుర్తు చేశారు గత ప్రభుత్వం దేశ ప్రధానికి గౌరవం ఇవ్వకపోతే ప్రజలు రాష్ట్రంలో ఏ తీర్పును ఇచ్చారో అదే గతి ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు లోకం, రాష్ట్ర ఓబిసి మోర్చా కార్యదర్శి లాలా సందీప్ సీనియర్ నాయకులు రాజ్ కుమార్, గోపాల్, సైదులు, దేశపాక జగన్, ప్రవీణ్ గౌడ్, లక్ష్మణ్, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అదుపు తప్పిన స్కూల్ బస్సు

- తప్ప తాగి బస్సు నడిపినట్లు డ్రైవర్ పై పేరెంట్స్ కి విద్యార్థుల సమాచారం
- 20 మంది పిల్లల్లకు స్వల్ప గాయాలు
- త్రుటిలో తప్పిన పెను ప్రమాదం
- స్పందించని స్కూల్ యాజమాన్యం





**క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, షాద్ నగర్:** షాద్ నగర్ పట్టణం స్కూల్ లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థుల పట్ల ఫీజుల వసూళ్లలో చూపే శ్రద్ధ విద్యార్థుల చదువు, వారి యోగక్షేమల పై దృష్టి పెట్టడం లేదా..? ఇలాంటి ప్రశ్నలకు అవుననే సమాధానం ఇస్తున్నారు విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లల కోసం కూలీ నాలి చేసి, వ్యవసాయం ఉద్యోగం,వ్యాపారం చేసే ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని కలలు కంటారు తల్లిదండ్రులు వారిని ఉదయం పాఠశాలకు పంపే సమయం నుండి ఇంటికి తిరిగి వచ్చే వరకు వారి కోసం ఎదురు చూస్తుంటారు వారు క్షేమంగా ఇంటికి తిరిగి వస్తారని కానీ వారి కల చెదిరే దుర్ఘటనలు వినప్పుడు చూడాల్సి వచ్చినప్పుడు వారి బాధలు వర్ణనాతీతం అచ్చం అలాంటి సంఘటన ఒకటి చోటు చేసుకుంది ఈ రోజు సాయం కాలం షాద్ నగర్ పట్టణం విజయ నగర్ కాలనీలో ఉన్న మాంటిస్సోరి స్కూల్ లో చదువుతున్న విద్యార్థులు రోజు లాగే స్కూల్ విడిచినంక స్కూల్ బసు ఎక్కి ఇంటికి తిరిగి వస్తుండగా డ్రైవర్ తప్పిదం వల్ల బస్సు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న గుట్టల్లోకి దూసుకెళ్లింది దీంతో బస్సు లో ఉన్న విద్యార్థులు ఒక్కసారిగా అరుపులు కేకలు వినిపించడంతో వెంటనే వారిని గమనించిన స్థానికులు వెంటనే వారి పేరెంట్స్ కు సమాచారం అందించారు వారు వెంటనే స్పందించి వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారి తల్లిదండ్రులు స్కూల్ యాజమాన్యాన్ని మొబైల్ ఫోన్ ద్వారా సంప్రదించగా వారు స్పందించక పోవడంతో వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని వెళ్లి నట్లు సమాచారం. దీంతో తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు స్కూల్ యాజమాన్యం గతంలో కూడ తమ పిల్లలకు సంబంధించి ఎలాంటి సంఘటన జరిగిన వెంటనే వారు తమ పలుకుబడితో నాయకుల, అధికారుల, పోలీసుల, ఇతర మార్గాల ద్వారా వారిని మేనేజ్ చేసి వారిపై చర్యలు లేకుండా చేశారని వాపో తున్నారు.

## భూనిర్వాసితులకు అండగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి,అందెల శ్రీరాములు

### అధికారులు ఇష్టానుసారంగా సర్వేలు చేయడాన్ని కండించిన ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి

### రైతులకు న్యాయం జరిగేవరకు ఎంతవరకైనా పోరాడుతాం కెవిఆర్, శ్రీరాములు అందెల

**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మండలంలో ఫ్యూచర్ సిటీ ఏర్పాటుకై 330 ఫీట్ల రోడ్డు కోసం భూములను కోల్పోతున్న రైతులను శుక్రవారం చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ తో కలిసి పరామర్శించి వారికి మనో ధైర్యాన్ని అందించారు..ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ. అధికారులు భూ సేకరణ చట్టానికి విరుద్ధంగా సర్వే నిర్వహించడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు ఎవరు కూడా అధైర్య పడవద్దని వారికి అండగా భారతీయ జనతా పార్టీ ఉంటుందని హామీ ఇచ్చారు.అలాగే శ్రీరాములు మాట్లాడుతూ త్వరలోనే రైతుల పక్షాన పెద్దన ఎత్తున నిరసన కార్యక్రమాన్ని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని, రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చే వరకు రైతులకు అండగా ఉంటామని తెలిపారు. అనంతరం రైతులందరూ కలిసి కొండా విశ్వేశ్వర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం,మహేశ్వరం అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, బిజెపి జాతీయ కిసాన్ మోర్చా నాయకులు పాపయ్య గౌడ్,కందుకూరు మండల్ మాజీ ఎంపీపీ మంద పాండు జ్యోతి, బిజెపి సీనియర్ నాయకులు బిక్షపతి, మాజీ సర్పంచ్ ప్రభాకర్, మాజీ ఎంపీటీసీ పాండు, జగదీశ్వర్ రెడ్డి, వెంకటేష్ ముదిరాజ్, రైతు నాయకులు సుధాకర్ రెడ్డి, బిజెపి మరియు బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలను పరిష్కరించాలి




## సీఎంకు మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి వినతి

**క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ:** ప్రజా సమస్యలను పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కోరారు. శనివారం దామరచర్ల మండలం యాదాద్రి ధర్మల్ ప్రాజెక్టుకు వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ.. మిర్యాలగూడ పట్టణ,చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పట్టణంలోని మధ్యలో ఉన్న రాంనగర్ లో వేల టన్నుల చెత్త పెద్ద పదార్థాలు అక్కడ వేయడం తోపాటు చెత్తను కాల్చడం వల్ల కాలుష్యం విషవాయువు ప్రజలు అనారోగ్యాల పాలౌతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. స్థానికంగా కాలనీ ప్రజలు ఉండలేక దూరప్రాంతాలకు వలస వెళ్తున్నారని ఈ విషయంపై ఎన్నిసార్లు అధికారులకు వివరించిన పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ఎన్నికల ముందు సాగర్ ఎడమకాల వర్ణ లెఫ్ట్ ఇరిగేషన్ల ప్రాజెక్టులు అంతర్భాగంగా ప్రభుత్వమే నడుపుతుందని హామీ ఇచ్చారని ఇప్పుడు అధికారంలో ఉండడం వల్ల లిఫ్టులను మరమ్మతులు చేసి ప్రభుత్వం నిర్వహణ చేసి రైతుల ఇబ్బందులను తొలగించాలని కోరారు. లిఫ్టులను పూర్తిస్థాయిలో ఆధునికరించేందుకు నిధులు కేటాయించాలన్నారు. లిఫ్టుల నిర్వహణకు ఆపరేటర్లను సిబ్బందిని ఏర్పాటు చేయాలని ప్రభుత్వమే నిర్వహించాలని కోరారు. మిర్యాలగూడ పట్టణంలో ఉన్న డంపింగ్ ఆడును తొలగించి వేరే చోటుకు మార్చాలన్నారు. యాదాద్రి ధర్మం పవర్ ప్లాంట్ లు భూములు కోల్పోయిన రైతులు అందరికీ ఉద్యోగాలు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. దామచర్ల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ లను యుద్ధ ప్రాతిపదికను పూర్తి చేయాలన్నారు సిఎస్-ఎస్ఆర్ కింద వైటిపిఎస్ ను అనుకొని ఉన్న గ్రామాలను అభివృద్ధి చేయాలని కోరారు . అరుణల వారందరికీ ఇందులో మీ ఇల్లు భరోసా అందించాలని పెండింగ్లో ఉన్న రైతులందరికీ రుణమాఫీ చేయాలన్నారు. దామరచర్ల మండలంలో పాత రైల్వే స్టేషన్ ను పునర్ధరించి రైతుల రాకపోకలను అయ్యే విధంగా చూడాలన్నారు. మండలంలో అన్ని లింకు రోడ్లను మరమ్మతు చేపట్టి బీటీ రోడ్లు వేయాలన్నారు. పోడు భూమి సాగు చేసుకున్న రైతులందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలన్నారు. ఆయన వెంట సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు రవినాయక్, వినోద్ నాయక్, నాయకులు పాపా నాయక్, ఎర్రనాయక్, బైరం దాయనంద్ ఉన్నారు.

# యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన కొర్ర రాంసింగ్ నాయక్





**దేవరకొండ టౌన్ డిసెంబర్ 07 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** ఈ మధ్యలో గడిచిన 2 నెలలుగా ఆన్లైన్ లో జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికలో 5700 ఓట్లతో గెలిచి జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నికైనట్లు 4 వ తేదీన వెలువడిన ఫలితాల్లో తెలిపారు. గతంలో విద్యార్థి సంఘంలో చురుకైన పాత్ర పోషించిన రాంసింగ్ ఎన్ ఎస్ యు ఐ లో జాతీయ స్థాయికి ఎదిగారు. తరువాత యువజన కాంగ్రెస్ లోను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా పనిచేసారు. గతంలో ప్రతిపక్ష పార్టీలో ఉన్నప్పుడు బీఆర్ యెస్ పార్టీపై అనేక ఉద్యమాలు చేశారు. యూవజన కాంగ్రెస్ జాతీయ స్థాయిలో నిర్వహించిన కార్యక్రమంలో ఢిల్లీలో అనేక కార్యక్రమంలో పాల్గొన్నారు .మిర్యాలగూడ.దేవరకొండ.మక్తల్.నారాయణా పేట. సత్తుపల్లి. మునుగోడు.నియోజకవర్గాలకు ఇంచార్జి గా పనిచేసారు. మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికలో నల్గొండ పార్లమెంట్ ఇంచార్జి గా పనిచేసారు. మొదటి నుంచి దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ కు ప్రియ శిష్యుడిగా. అత్యంత నమ్మకస్తుడిగా పేరును సంపాదించారు. అయితే మొన్న జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో నల్గొండ జిల్లా అధ్యక్షుడిగా పోటీచేసి 5700 ఓట్లతో ద్వితీయ స్థానంలో నిలిచారు. కాగా రాంసింగ్ నాయక్ సతిమతి మొన్నటి వరకు మైనంపల్లి ఎంపీటీసీ గా కొనసాగారు. రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే సహకారంతో కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యేలు బాలునాయక్ జయవీర్ రెడ్డి. బత్తుల లక్ష్మారెడ్డి.డీసీసీ అధ్యక్షులు శంకర్ నాయక్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు...

# దొంగ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం : బిబిఆర్ వేణు




బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) ఆరు గ్యారంటీలు, 66 అబద్ధాల కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన పై బీజెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు ఆర్కేపురం డివిజన్ నుంచి బిజెపి అధికార ప్రతినిధి, మీడియా ఇంచార్జ్ బిబిఆర్ వేణు బిజెపి శ్రేణులతో కలిసి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి అనతి కాలంలోనే ప్రజా వ్యతిరేకతను కూడగట్టుకున్న పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వమని, అధికారంలోకి వచ్చిన తర్వాత హైడ్రా పేరుతో పేదల ఇల్లు కూల్చివేయడం, ఫార్మాసిటీ పేరుతో పేదల భూములు గుంజుకోవడం, హిందూ దేవాలయాల పై దాడులు వంటి అనేక సంఘటనలు కాంగ్రెస్ ప్రభుత్వంలో చోటుచేసుకున్నాయని, ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని, బిజెపి పార్టీ పేదల పక్షాన ఉంటూ కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేసే విధంగా ముందుకు వెళ్తామని, బిఆర్ఎస్ పార్టీ నిరంకుశంగా వ్యవహరించడంతో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఓటు వేస్తే అది కూడా అదే దారిలో పయనిస్తుందని ప్రజలు అన్ని గమనిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ అమలు కాని హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చారని కాంగ్రెస్ ప్రభుత్వ దొంగ హామీలను బీజెపి పార్టీ తరఫున ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసేదాకా బిజెపి పార్టీ ప్రశ్నిస్తూనే ఉంటుందని, ప్రజలకు అండగా ఉంటూ వారి తరఫున పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కిరణ్ కుమార్, గౌడ్, పాండు, రమేష్ గుప్త, సైదయ్య, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



## వర్షం కారణంగా ఇండ్లలోకి ఇండ్లలోకి మురికి నీరు

**మందమర్రి టౌన్ డిసెంబర్ 7 క్రైమ్ మిర్రర్:**మందమర్రి పట్టణంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయం ప్రక్కనగల పెద్ద కాలువ పైన ఇంటి నిర్మాణం చేయడం వలన వర్షం కురిసిన ప్రతిసారి నీటి ప్రవాహం సరిగా లేక పక్కనే ఉన్న ఇండ్లలోకి మురికి నీరు చేరుతుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ మురికి నీరు వలన అనారోగ్యాల పాలవుతున్నామని అన్నారు. గత ప్రభుత్వం నాయకులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా ఫలితం లేకుండా పోయిందని. మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోవడంలేదని కాలనీవాసులు వాపోయారు.ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ చొరవ తీసుకొని కల్వ పైన ఉన్న కట్టడాన్ని తీసి వేయించి తక్షణమే సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు కోరారు.

## దాతల సహకారం అభినందనీయం




**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** ప్రాథమిక పాఠశాల ఇంద్ర రెడ్డి నగర్ విద్యార్థులకు సివిల్ ఇంజనీర్స్ సాఫ్ట్వేర్ అయినటువంటి శ్రవణ్ సుమారు 120 మంది విద్యార్థులకు షూస్ డొనేట్ చేయడం జరిగింది. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని తెలిపారు పిల్లలకు స్వీట్స్ మరియు ఫ్రూట్స్ డిస్ట్రిబ్యూట్ చేశారు.ఈ కార్యక్రమంలో బిర్లా ఓపెన్ మైండ్స్ స్కూల్ సూపర్వైజర్ తిరుమణి బాల్రాజు ,శివ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేష్ ఉపాధ్యాయులు రామకృష్ణ ,మౌనిక ,తులసి పాల్గొన్నారు




## మీడియా మిత్రుల ఆధ్వర్యంలో ఎస్ఐ హరీష్ కు సంతాప సభ

**వాజేడు, క్రైమ్ మిర్రర్ న్యూస్:** ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలోని హనుమాన్ సెంటర్ నందు వాజేడు, వెంకటాపురం మండలాల మీడియా మిత్రుల ఆధ్వర్యంలో స్నేహశీలి కీ"శే ఎస్ఐ రుద్రారపు హరీష్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని శనివారం సంతాప సభను ఏర్పాటు చేసి హరీష్ చిత్రపటానికి పూలమాలలు వేసి సంతాప సభను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ బండారి కుమార్, మీడియా మిత్రులు, పలువురు మాట్లాడుతూ మంచికి మారుపేరు, సహనశీలి, మానవత్వం, పెద్దరికం మూర్తీభవించిన మహెూన్నత వ్యక్తిగా చిరునవ్వుల పలకరింపులతో అందరి హృదయాలలో సుస్థిర స్థానం పొంది మాకు ఆదర్శంగా నిలిచి మానుండి దూరమైన మీ మధురస్మృతులు ప్రతి క్షణం మామదిలో మెదులుతూనే ఉంటాయని, మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, ఆ దేవున్ని ప్రార్థిస్తూన్నామని, మీదివ్య ఆశీస్సులతో, తీపి జ్ఞాపకాలతో ఎల్లప్పుడూ మామధ్యలోనే ఉంటారంటూ...ఆయన జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వాజేడు, వెంకటాపురం మండలాల మీడియా మిత్రులు, వెంకటాపురం సిఐ బండారి కుమార్, ఎస్ఐ కొప్పుల తిరుపతిరావు, ఎస్ఐ గుర్రం కృష్ణ ప్రసాద్, డీటి రాహుల్ చంద్ర వర్మ, కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ బాబు, వాజేడు నాగారం మాజీ సర్పంచ్ తల్లడి ఆదినారాయణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ప్రసాద్ బాబు, దత్తుడు బాబు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, మండల గ్రామీణ వైద్యులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# మాతృదేవోభవ అనాధ ఆశ్రమం ఖాతాలో మరొక్క అవార్డు




**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్)** హేవేన్ హెూమ్స్ సొసైటీ 20వ వార్షికోత్సవం సందర్భంగా హేవేన్ హెూమ్స్ సొసైటీ ఫౌండర్ వరలక్ష్మి ఆధ్వర్యంలో తెలంగాణ వ్యాప్తంగా వివిధ రంగాలల్లో విశిష్టసేవలు అందిస్తున్న సమాజసేవకులను గుర్తించి తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ వారి సౌజన్యంతో రవీంద్రభారతిలో సేవ భారత్ అవార్డ్-2024 అందించటం జరిగింది. ఇందులో భాగంగా మాతృదేవోభవ అనాథ ఆశ్రమం ఆధ్వర్యంలో మానసిక వికలాంగులకు, అనాథలకు తప్పిపోయిన వారిని బాగుచేసి వారి కుటుంబసభ్యులకు అప్పగిస్తున్న సేవాకార్యక్రమాలను గుర్తించి ఆశ్రమ వ్యవస్థాపకులు గట్టు గిరి ఇందిరా దంపతులకు సిబిఐ మాజీ జెడి వి.వి లక్ష్మీనారాయణ చేతుల మీదుగా సేవ భారత్ అవార్డ్-2024 ను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు వ్యక్తలు మాట్లాడుతూ అనాథలు, మానసిక వికలాంగులకు సేవాలో గట్టు గిరి ఇందిరా దంపతులు చేస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు. చనిపోయిన అనాథ శవాలకు సొంతకొడుకుల తలకొరివి పట్టి వారికి అంత్యక్రియలు నిర్వహించడం గొప్పవిషయమని అన్నారు. గట్టు గిరి ఇందిరా దంపతులు మాట్లాడుతూ ఇప్పటి వరకు వివిధ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో 182 అవార్డులు అందుకోవడం జరిగిందని అదేవిధంగా మేము చేస్తున్న సేవలను గుర్తించి సేవ భారత్ అవార్డ్-2024 ను అందించటం చాల సంతోషంగా ఉందని సమాజసేవా పట్ల మరింత బాధ్యతను పెంచిందని వారన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ జిల్లా సెషన్ జడ్జి నేరెళ్ల మాల్యాద్రి, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య, కుటుంబసంక్షేమ శాఖ డైరెక్టర్ డా.అనురాధ మేడోజు, కీర్తి లతా గౌడ్, డా.ఎన్.ఎస్ సుధారాణి, సుధాకర్ గండె, సాయిబాబా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ నాయకులను అభినందించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్




**క్రైమ్ మిర్రర్, నందిగామ:** నందిగామ మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ ఫలితాల్లో నందిగామ మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా వెంకట్ చారి నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ గుండాల అనిల్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,మాజీ ప్రతాప్ రెడ్డి తో కలిసి శనివారం యూత్ కాంగ్రెస్ నాయకులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని యూత్ కాంగ్రెస్ ను బలోపేతానికి కృషి చేయాలని,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శ్యామసుందర్ రెడ్డి,మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్,మండల అధ్యక్షుడు జంగా నర్సింహా మాజీ ఎంపీటీసీలు కొమ్ము క్రిష్ణ, కుమారస్వామి గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నర్సింహా, సీనియర్ నాయకులు కావాలి క్రిష్ణ, రవీందర్ గౌడ్, ఆవుల శివ, అనిల్ రెడ్డి,రాజేందర్ తదితరులు పాల్గొన్నారు..

## ఉచితంగా విద్యార్థులకు ప్లేట్స్, బాటిల్స్ పంపిణి




**క్రైమ్ మిర్రర్, నందిగామ:** విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వెంకమ్మగూడ తాజా మాజీ సర్పంచ్ రజినీత వీరేందర్ గౌడ్ అన్నారు. వెంకమ్మగూడ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ప్లేట్స్ , వాటర్ బాటిల్స్, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ రజినీత వీరేందర్ గౌడ్ మాట్లాడుతూ.. విద్యార్థులకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లపుడు అందిస్తాం అన్నారు . ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ యువకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
6 ఆదివారం 8-12-2024

# సారధి నగర్ రైల్వే అండర్ బ్రిడ్జిని ప్రారంభించిన తుమ్మల

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం జిల్లా ప్రతినిధి :** నెరవేరిన ఈ ప్రాంత ప్రజల కల సుదీర్ఘకాలంగా ఖమ్మం నగరవాసులు ఎదురుచూస్తున్న సారధి నగర్ మామిళ్లగూడెం రైల్వే అండర్ బ్రిడ్జి మంత్రి తుమ్మల కృషితో ప్రజలకు అందుబాటులోకి వచ్చి వారి చేతుల మీదగా ప్రారంభోత్సవం జరుపుకోవడం శుభ పరిణామం, అనంతరం ఖమ్మం నియోజకవర్గ ఏ బ్లాక్ అధ్యక్షులు ఎర్రం బాలగంగాధర్ తిలక్ అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు ప్రసంగిస్తూ దాదాపు నాలుగు దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న సమస్య పరిష్కారమై ఈరోజు ఈ ప్రాంత ప్రజలు సమక్షంలో ప్రారంభించుకోవడం శుభపరిణామం అన్నారు అదేవిధంగా మీ అందరి సహకారంతో జిల్లా అధికార యంత్రాంగంతో ఖమ్మం జిల్లా మరియు ఖమ్మం నియోజకవర్గ అభివృద్ధికి మౌలిక వసతులు రూపకల్పనకు ప్రజల కోసం సంక్షేమ పథకాల అమలుకు అహర్నిశలు కృషి చేస్తానన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజుముల్ ఖాన్ ,నగర పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు , నగర మేయర్ పూనకొల్లు నీరజ, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ , మున్సిపల్ కమిషనర్ అగస్త్య , నగర పాలక సంస్థ ఉప మేయర్ ఫాతిమా జోహార్ ,స్థానిక కార్పొరేటర్ కన్నం వైష్ణవి, దుదుకూరి వెంకటేశ్వర్లు , మాజీ కార్పొరేటర్లు నాగండ్ల దీపక్ చౌదరి, వడ్డే బోయిన నరసింహారావు , మాజీ కౌన్సిలర్ సింగం అంజయ్య, నగర బీసీ సెల్



అధ్యక్షులు బాణాల లక్ష్మణ్ , స్థానిక నాయకులు ఎస్కే రజ్జ, బోజడ్ల సత్యనారాయణ , నరసింహారావు తదితరులు పాల్గొని ప్రసంగించారు ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, నగర ప్రముఖులు, కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ శ్రేణులు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో 70 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కెసిఆర్ ఇచ్చిన లక్ష రూపాయలతో పాటు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తులం బంగారం ఇస్తామన్న మాట ఎక్కడ పోయిందని ప్రభుత్వాన్ని నిలదీశారు. కళ్యాణ లక్ష్మీ చెక్కులు తీసుకున్న వారందరూ కూడా తులం బంగారం కోసం కచ్చితంగా ప్రభుత్వాన్ని నిలదీయాలని కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని మీ దగ్గరికి వచ్చిన ప్రతి నాయకుడిని ఎక్కడ నా తులం బంగారమని నిలదీయండని ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకునే వరకు ప్రజల పక్షాన పోరాడుతామని తెలిపారు.

# నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన..బండి రాజు ముదిరాజ్



**చౌటుప్పల్,డిసెంబర్ 07(క్రైమ్ మిర్రర్):** రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అనుచరులు విజయం సాధించారు.రాజగోపాల్ రెడ్డి ప్రధాన అనుచరుడు చౌటుప్పల్ మున్సిపల్ తంగడపల్లి గ్రామానికి చెందిన బండి రాజు ముదిరాజ్ నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా ఘనవిజయం సాధించాడు.తన విజయానికి సహకరించిన జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి,మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి,ఉమ్మడి నల్గొండ జిల్లా ఎమ్మెల్యేలకు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి నల్గొండ ఎంపీ కుందూరు జయవీర్ రెడ్డిలకు ఎన్నికకు కష్టపడ్డ ప్రతి ఒక్క యువజన కాంగ్రెస్ కార్యకర్తకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మామిళ్ళగూడెం ప్రజల కల నేడు ఫలించింది



నా చిన్నతనం నుండి ఇక్కడే నివాసిస్తున్నాను ప్రతిసారి రైల్వే అండర్ బ్రిడ్జి కోసం వినతులు ఇచ్చిన ఎవరు పట్టించుకోలేదు. మామిళ్ళగూడెం ప్రజలు కాల్వ ఒడ్డు పోవాలి అంటే చుట్టు తిరిగి కనీసం 4 కి.మీ ప్రయాణం చేయాల్సిన పరిస్థితి చాలా మందికి పట్టాలు దాటే క్రమంలో ప్రమాదాలు జరిగేవి నేడు మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ఇచ్చిన మాట ప్రకారం ఈ అండర్ బ్రిడ్జి నిర్మాణం చేసి నేడు ప్రారంభించడం చాలా సంతోషంగా ఉంది మంత్రికి మామిళ్ళగూడెం ప్రజలు రుణపడి ఉంటారు.

**శబాసు భార్గవ్ మామిళ్ళ గూడెం వాస్తవ్యుడు**

# సీఎం కప్ క్రీడల నిర్వహణపై సమావేశం

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కార్పొరేషన్ మేయర్ అధ్యక్షతన గ్రామ, మండల స్థాయిలో నిర్వహించే సీఎం కప్ ఆటల పోటీల నిర్వహణకు సంబంధించి సమావేశం నిర్వహించారు. గ్రామస్థాయి, మండల స్థాయిలో ఈనెల 8, 9న మరియు 11, 12, 13న నిర్వహించే కబడ్డీ, కొక్కో బడంగ్పేట్ లోని ప్లే గ్రౌండ్ లో, వాలీబాల్ జడ్పీహెచ్ఎస్ నాదర్గుల్ గ్రామంలో నిర్వహిస్తున్నామని, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పిఈటిలు ఆసక్తిగల విద్యార్థులను ఎంపిక చేయాలని పూర్తి వివరాలకు దేవదాస్ 9866691079, 7989792414 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని తెలిపారు.

## రాజేంద్రనగర్‌లో ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా 2కే రన్.

**గండిపేట్(క్రైమ్ మిర్రర్):** ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలను పురస్కరించుకోని రాజేంద్రనగర్ సర్కిల్ జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో 2కే రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాజేంద్రనగర్ సర్కిల్ నుంచి డైరీఫామ్ జంక్షన్, బుద్వేల్ మీదుగా ఈ ర్యాలీ కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఏసీ స్పోర్ట్స్ యాదగిరిరావు, జోనల్ కమీషనర్ చార్మినార్ వెంకన్న, ఉపకమీషనర్లు రవికుమార్, జయంతి, సురేందర్, సరిత, అరుణ, ఎస్ఈ మహేశ్వర్, ఈఈ నరేందర్, ఏఎంవోహెచ్ రజనీకాంత్, జోనల్ స్పోర్ట్స్ ఇన్స్పెక్టర్ రాహుఫ్, శానిటేషన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




# ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి జూపల్లి కృష్ణారావు

మద్నూర్ క్రైమ్ మిర్రర్ న్యూస్: కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం మద్నూర్ మండలంలోని ఎల్లమ్మ బండల దగ్గర శనివారం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవన నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ %C%పర్యాటక శాఖ మరియు నిజామాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు,జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావుతో కలిసి శంకుస్థాపన చేశారు.అనంతరం మంత్రి మీడియతో మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ను ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తుందని,రాష్ట్ర ప్రభుత్వం విద్య,ఉపాధి రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు.అందులో భాగంగానే ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ను ప్రారంభిస్తున్నామని,కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నెలకొల్పుతున్నట్లు తెలిపారు.పేద విద్యార్థులకు ఇది వరం లాంటిదని,పేదల పిల్లలు పెద్ద చదువులు చదవాలనే మంచి ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ కు శ్రీకారం చుట్టారని,హైదరాబాద్ నగరంలో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ మరియు యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీలను కూడా అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు తెలిపారు.విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాదిలోనే 55,143 ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని,కామారెడ్డి జిల్లాలో మొదటగా జుక్కల్ నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు కావడం పట్ల జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు తాపత్రయం,కృషిని మంత్రి అభినందించారు.ఉన్నత విద్యావంతుడు అయిన ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు



వెనుకబడిన జుక్కల్ నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి కృషి చేస్తారని మంత్రి ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్,కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్,ప్రభుత్వ అధికారులు,మద్నూర్ సొసైటీ చైర్మన్,వైస్ చైర్మన్,డైరెక్టర్లు,మండల నాయకులు,కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లో రాణించాలి: ఎంఈఓ వెంకటేశ్వరరావు

**వాజేడు, క్రైమ్ మిర్రర్ న్యూస్:** ములుగు జిల్లా వాజేడు మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సీఎం కప్ క్రీడా పోటీలను ఎంఈఓ తేజావత్ వెంకటేశ్వరరావు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సోయం ఆనందరావుతో కలిసి శనివారం సంయుక్తంగా ప్రారంభించారు. ఈ క్రీడా పోటీలలో వాజేడునాగారం గ్రామపంచాయతీ పరిధిలోగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, కస్తూరిబాయి ఉన్నత పాఠశాల విద్యార్థులు, గురుకుల పాఠశాల విద్యార్థులు పాల్గొనగా వారికి కబడ్డీ, కోకో, వాలీబాల్, లాంగ్ జంప్ వంటి క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు శారీరక ధృఢత్వానికి ఆటలు చాలా దోహదపడతాయని, విద్యార్థులు క్రీడల పై ఆసక్తి చూపడం వల్ల చెడు మార్గాలకు దూరమవుతారని, తద్వారా బంగారు భవిష్యత్తును నిర్మించుకోవచ్చని, ఆటల వలన విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా ఉంటారని, విద్యార్థులు జట్టుగా ఆడే ఆటల వలన సమాజంలో ఇతర వ్యక్తులతో ఏవిధంగా మెలగాలో తెలుస్తుందని, విజయాలు సాధించాలంటే సమిష్టి కృషి ఎంత అవసరం ఉంటుందో ఆటల ద్వారా అర్థమవుతుందని, విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లో రాణించాలని అన్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు సోయం ఆనందరావు మాట్లాడుతూ ఆటలలో గెలుపు,ఓటములు సహజమని, విద్యార్థులు ఎటువంటి బేషజాలకుపోకుండా క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు పొరిక స్వరూప్ సింగ్, వ్యాయామ ఉపాధ్యాయులు రాజ్యలక్ష్మి, అరుణ, పద్మ, దేవేంద్ర, మల్లయ్య, కుమార్ బాబు, ప్రభాకర్, ఆనంద్,



రాజేష్, శ్రీరంగం, ఆయా పాఠశాలల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# బస్సు షెల్టర్ ను ప్రారంభించిన కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్

**భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 07 (క్రైమ్ మిర్రర్):** కొత్తగూడెం ఏరియాలోని జే.వి.ఆర్.ఓ.సి మరియు కిష్టారం ఓసి లలో పనిచేయుచున్న కార్మికులు రామవరం మరియు చుట్టుపక్కల పరిసర ప్రాంతాలలో నుండి నుండి డైలీ అప్ అండ్ డౌన్ రోడ్డు మార్గం ద్వారా బస్సులలో ప్రయాణం చేస్తున్నారు. వారి అవసర నిమిత్తము అలాగే చుట్టుపక్కల నివసిస్తున్న ప్రజలు మాతా శిశు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి వెళ్లేటప్పుడు వాహనాలను ఎక్కే వరకు రెస్ట్ షెల్టర్ లేక ఇబ్బంది పడుతున్నారని అలాగే ఎండాకాలంలో కానీ వర్షాకాలంలో కానీ ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉండే విధంగా నిర్మించిన బస్సు షెల్టర్ ను కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా జి.ఎం మాట్లాడుతూ రామవరం మరియు చుట్టుపక్కల పరిసర ప్రాంతాలలో నివాసం ఉంటూ రోడ్డు మార్గం ద్వారా బస్సుల యందు డైలీ అప్ అండ్ డౌన్ చేస్తున్న కార్మికుల నిమిత్తం ఈ బస్సు షెల్టర్ ను నిర్మించడం జరిగిందన్నారు. అలాగే ఈ యొక్క నిర్మాణం త్వరితగతిన పూర్తిచేసిన ఎజిఎం (సివిల్) సిహెచ్. రామకృష్ణ మరియు వారి బృందాన్ని అభినందించారు. ఉద్యోగులు డైలీ అప్ అండ్ డౌన్ చేస్తున్నప్పుడు వర్షాకాలం మరియు ఎండాకాలంలో వారు బస్ వచ్చేవరకు అలాగే చుట్టుపక్కల నివసిస్తున్న ప్రజలు మాతా శిశు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి వెళ్లేటప్పుడు వాహనాలను ఎక్కే వరకు ఉండుటకు ఎటువంటి షెల్టర్ లేనందున ఉద్యోగస్తులు, చుట్టుపక్కల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పాత్రికేయ మిత్రుల ద్వారా తెలిసిన వెంటనే జిఎం సివిల్ అధికారులను శ్రీ ఇంక్లైన్ నందు బస్సు షెల్టర్ నిర్మించుటకు అనువైన స్థలమును గుర్తించి బస్సు షెల్టర్ ను నిర్మించవలసిందిగా ఆదేశించడం జరిగిందని అందుకు అనుగుణంగా సివిల్ అధికారులు శ్రీ ఇంక్లైన్ మాతా శిశు ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ఉన్న ఈ స్థలమునందు గుర్తించి త్వరితగతిన షెడ్ నిర్మాణమును పూర్తి చేయడం జరిగిందన్నారు.



అలాగే సింగరేణి నందు కొత్తగూడెం ఏరియా అత్యధికంగా బొగ్గు ఉత్పత్తి చేస్తుందన్నారు. ఉద్యోగులందరూ జీరో యాక్సిడెంట్ తో మరియు రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి, రవాణా చేసి మనకు నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జిఎంతో పాటు కొత్తగూడెం ఏరియా ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ వి మల్లికార్జునరావు, ఐఎన్టీయుసి ప్రతినిధి గౌస్, అధికారుల సంఘం ప్రతినిధిగా కే.శేషశ్రీ, ఎస్ ఓ టు జి ఎం జీవి కోటిరెడ్డి, ఏజిఎం (సివిల్) సిహెచ్ రామకృష్ణ, డిజిఎం (పర్సనల్) బి. శివ కేశవరావు, అధికారులు ఎన్.యోహాన్, ఎం.వెంకటేశ్వరరావు, టి.సత్యనారాయణ, బి.మాధవ్, కరుముల్లా, ఎం. మురళి, వి.శ్రీనివాసరావు, అచ్యుతరామయ్య మరియు ఇతర అధికారులు, సిబ్బంది, కాంట్రాక్ట్ కార్మికులు, మాతా శిశు ఆసుపత్రి లోని సిబ్బంది పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
ఆదివారం 8-12-2024



# మద్నూర్ మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం





**మద్నూర్ క్రైమ్ మిర్రర్ న్యూస్:** కామారెడ్డి జిల్లా మద్నూర్ మార్కెట్ కమిటీ చైర్మన్,వైస్ చైర్మన్, పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ %ు% పర్యాటక శాఖ మరియు నిజామాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు శనివారం హాజరయ్యారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రికి ఘన స్వాగతం పలికారు.మద్నూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం భారీ ర్యాలీగా గురు ఫంక్షన్ హాల్ కు చేరుకున్నారు.మంత్రి కి జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు,కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాలు కప్పి,పుష్ప గుచ్చాలు అందజేసి ఘనంగా సన్మానించారు.అనంతరం మద్నూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అయిల్వార్ సౌజన్య,వైస్ చైర్మన్ పరమేష్ పటేల్ మరియు డైరెక్టర్ల తో జిల్లా మార్కెట్ శాఖ అధికారి రమ్య,చైర్ పర్సన్ రమ్య పాలకవర్గ సభ్యుల చేత ప్రమాణస్వీకారం చేయించారు.ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు నూతన కమిటీని అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ....మార్కెట్ కమిటీ చైర్మన్ ల పదవులలో పారదర్శకత కోసం,దేశంలో ఎక్కడా లేని విధంగా ఇంటర్వ్యూ పద్ధతిలో అభ్యర్థులను ఎంపిక చేసి ఒక నూతన ఒరవడికి శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావును మంత్రి అభినందించారు.పదవులు రావడం సహజమే కానీ వాటిని సమర్థవంతంగా,అంకితభావంతో నిర్వర్తించి మంచి గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు.మార్కెట్ కమిటీ సభ్యులు అందరూ దేశానికి ఆదర్శంగా నిలుస్తున్న కరీంనగర్ జిల్లాలోని ముల్కనూరు సొసైటీని సందర్శించాలని సలహా ఇచ్చారు.సభ్యులందరూ సమిష్టి కృషితో మద్నూర్ మార్కెట్ కమిటీని అభివృద్ధి చేసి మంచి గుర్తింపు తీసుకొచ్చే విధంగా పనిచేయాలని,రైతుల సంక్షేమం కోసం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని చెప్పారని,రెండు లక్షల లోపు ఉన్న రైతుల రుణాలు అన్నీ మాఫీ చేశామని,సన్నాలకు క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తున్నామని,అదేవిధంగా ధాన్యం కొనుగోలు చేసిన మూడు,నాలుగు రోజుల్లోనే రైతుల ఖాతాలో డబ్బులు జమ చేస్తున్నామని తెలిపారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని,వారు చేసిన అప్పులకు కూడా వడ్డీలు కడుతూ ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ ఆరు గ్యారెంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని,గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యమకారులను,ప్రజా ఉద్యమాలను అణచివేసిందని,నిర్బంధాల నడుమ పరిపాలన కొనసాగించిందని విమర్శించారు.ప్రజా ప్రభుత్వంలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించామని,ధర్నాలు నిరసనలు తెలుపుకోవడానికి ప్రజలకు అవకాశం కల్పించామని తెలిపారు.పదేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంటుందని ప్రజలకు అనేక సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్,డీసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్,కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆసీస్ సాంగ్వన్,బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి,మార్కెట్ కమిటీ కార్యదర్శి రామ్నాథ్,సంఘం ప్రభుత్వ అధికారులు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు,మాజీ ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శిగాఎన్నికైన.. చింతల శివప్రసాద్..



చౌటుప్పల్,డిసెంబర్ 07(క్రైమ్ మిర్రర్): రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అనుచరులు విజయం సాధించారు.రాజగోపాల్ రెడ్డి ప్రధాన అనుచరుడు చౌటుప్పల్ మున్సిపాలిటీ లింగారెడ్డిగూడెం ఒకటో వార్డుకు చెందిన చింతల శివప్రసాద్ యువజన కాంగ్రెస్ మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శిగా ఘనవిజయం సాధించాడు.తన విజయానికి సహకరించిన జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి,మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి,ఉమ్మడి నల్గొండ జిల్లా ఎమ్మెల్యేలకు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి లకు ఎన్నికకు కష్టపడ్డ ప్రతి ఒక్క యువజన కాంగ్రెస్ కార్యకర్తకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మహిళా శక్తి భవనాలకు స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్...



**భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 07 (క్రైమ్ మిర్రర్):** మహిళా శక్తి భవన సముదాయాల నిర్మాణం కోసం లక్ష్మీదేవిపల్లిలోని ఇల్లందు క్రాస్ రోడ్ లో కేటాయించిన స్థలాన్ని శనివారం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీర్ శ్రీనివాస్ రావును అక్కడ చేపట్టబోయే నూతన భవన నిర్మాణ అంచనాలను అడిగి తెలుసుకున్నారు. మహిళా శక్తి భవనాలకు రూ 5. కోట్ల వ్యయ అంచనాలను రూపొందించినట్లు తెలిపారు. అత్యంత విశాలమైన భవనాన్ని ఏర్పాటు చేయాలని అధికారుల ఆదేశించారు. మహిళా శక్తి భవనాలు అందుబాటులోకి వస్తే స్వయం సహాయక సంఘాలకు ఎంతగానో దోహదపడతాయని అన్నారు.

# ట్రాన్స్‌పోర్ట్ రంగ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కలిసికట్టుగా ఉద్యమించాలి

### రంగారెడ్డి జిల్లా ట్రాన్స్‌ఫోర్ట్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి జాజాల రుద్రకుమార్



**గండిపేట్(క్రైం మిర్రర్):** ఈ నెల 7వ తేదీన జరగాల్సిన ఆటో, క్యాబ్, టాక్సీ, డ్రైవర్ల జేఏసీ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బంద్ వాయిదా వేయడం జరిగిందని రంగారెడ్డి జిల్లా ట్రాన్స్‌ఫోర్ట్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి జాజాల రుద్రకుమార్ అన్నారు. రాజేంద్రనగర్ చౌరస్తా ఎన్ఐఆర్డి కమాన్ ఆటో స్టాండ్ వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌కు తమ సమస్యలతో కూడిన వినతిపత్రం రూపంలో అందించారు. రాజేంద్రనగర్ మండల భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు బచ్చలకూర స్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రుద్రకుమార్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆటో, టాక్సీ, క్యాబ్ డ్రైవర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడం వలన ఆటో, క్యాబ్, డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల మేనిఫెస్టోలో ఆటో, క్యాబ్ డ్రైవర్లకు అధికారంలోకి రాగానే సంవత్సరానికి 15 వేల రూపాయలు ఇస్తామని ప్రకటించడం జరిగిందన్నారు. అదేవిధంగా ఆటో మోటార్ రంగం కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని చెప్పడం జరిగిందన్నారు. అయినా ఇప్పటివరకు ఎలాంటి సంక్షేమ పథకాలు అమలు చేయలేకపోగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యం కల్పించడం ద్వారా రాష్ట్రంలో ఉన్న ఆటో డ్రైవర్ల అందరికీ జీవనోపాధిపై పెద్ద దెబ్బ తగిలిందన్నారు. నష్టపోయిన డ్రైవర్లను ఆదుకుంటామని రాష్ట్ర ముఖ్యమంత్రి, రవాణా శాఖ మంత్రిలు సందర్భాలలో ఆదుకుంటామని చెప్పడం జరిగిందన్నారు. గత 12 నెలల కాలం గడుస్తున్న ఆదుకున్న దాఖలాలు లేవు అనేక మంది డ్రైవర్లు తీవ్రంగా ఇబ్బందుల పాలై ఉన్న ఆటోలో అమ్ముకోవడం ఫైనాన్స్ కట్టలేక కుటుంబాలు కలవలేక ఇబ్బందికి గురై చనిపోతున్నారన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా ఆటో గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలు పెరిగాయన్నారు. మీటర్ చార్జీలు పెంచకపోవడం బాధ్యత రహితం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. వీటి సమస్యలపై అన్ని కార్మిక సంఘాల జేఏసీగా ఏర్పడి తెలంగాణ బంద్కు పిలుపునివ్వడం జరిగిందన్నారు. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కార్మిక సంఘం నాయకులతో చర్చలు జరిపి వెంటనే న్యాయమైన సమస్యలు పరిష్కరిస్తామన్నందువల్ల రాష్ట్ర వ్యాప్తంగా బందును వాయిదా వేయడం జరిగిందన్నారు. ఒకవేళ పరిష్కారం చేయని యెడల తిరిగి కార్యాచరణ ప్రకటించబోతామని వారి విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. రాజేంద్రనగర్ ఎన్ ఐ ఆర్ డి కమాన్ ఆటో యూనియన్ నాయకులు, రాజేంద్రనగర్ ఆటో యూనియన్ అధ్యక్షులు ఉమర్బా, బు, మహేష్ కుమార్, యాదగిరి, రాజేంద్రనగర్ ఆటో యూనియన్ కార్యదర్శి నరేష్, రాజు, మహేష్, కృష్ణ, చంద్రశేఖర్, టిల్లు, అక్బర్, అశోక్, పరమేష్, గిరి తదితరులు పాల్గొన్నారు.



మహేశ్వరం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా విజయం సాధించిన సందర్భంగా బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డిని మర్యాదపూర్వకంగా సుభాన్ యాదవ్ కలవడం జరిగింది(బాలాపూర్ క్రైమ్ మిర్రర్)



## పర్యావరణాన్ని పరిరక్షించేందుకు అందరూ మొక్కలు నాటాలి

### శ్రీ వెంకటేశ్వర కాలనీలో మొక్కలు నాటిన కాలనీ వాసులు

గండిపేట్(క్రైం మిర్రర్): పర్యావరణాన్ని పరిరక్షించేందుకు అందరూ మొక్కలు నాటాలని శ్రీ వెంకటేశ్వర కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు బి.ఉపేంద్రనాథ్‌రెడ్డి, 7వ వార్డు కౌన్సిలర్ పద్మరావులు పేర్కొన్నారు. కాలనీ 60 అడుగుల రోడ్డుపై నిర్మించిన డివైడర్ వద్ద మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కాలనీ వాసులు, మహిళలు, పిల్లలు వాలీఓక్ కాలేజీ విద్యార్థులు పాల్గొని మొక్కలను నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్‌రావు, అఖిల్‌షైక్, ఆరిఫ్, మొహమ్మద్, సందీప్‌రాజారెడ్డి, జస్వంత్, శేషు, విశ్వనాథ్, జగదీష్, సుజాత, రూపా, విజయలక్ష్మి, రాధికా, లావణ్య, శ్యామల, స్వప్న, మహమూదునిస్సా బేగం, సబీరా బేగం తదితరులు పాల్గొన్నారు.

## అల్కాపూర్ మహాత్మాగాంధీ పార్కులో బాత్‌రూమ్‌ల నిర్మాణానికి ఇంత జాప్యమా..?

### మణికొండ మున్సిపాలిటీ కౌన్సిలర్ ఆలస్యం నవీన్‌కుమార్



గండిపేట్(క్రైం మిర్రర్): మంజూరైన పనులను ప్రారంభించి పూర్తి చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని మణికొండ మున్సిపాలిటీ కౌన్సిలర్ ఆలస్యం నవీన్‌కుమార్ అన్నారు. అల్కాపూర్ టౌన్‌షిప్‌లో ఉన్న మహాత్మా గాంధీ పార్క్‌లో ప్రజల సౌకర్యార్థం బాత్‌రూమ్స్ కట్టడానికి దాదాపు 18 నెలల క్రితం కౌన్సిల్‌లో ప్రతిపాదించగా సాంక్షన్ అయినప్పటికి కట్టడం మొదలు పెట్టడం లేదన్నారు. ఇదే విషయాన్ని మున్సిపాలిటీ కమీషనర్ దృష్టికి తీసుకువచ్చి వివరించామన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రతి కౌన్సిల్‌లో అధికారులను నిలదీస్తూ వస్తుండగా గతంలో టెక్నికల్ అనుమతుల వల్ల జాప్యం జరిగిందని చెప్పడం జరిగిందన్నారు. ఇప్పటికైనా టెండర్ ప్రక్రియని తోందరగా పూర్తి చేసి పనులను ప్రారంభించాలని కోరడం జరిగిందన్నారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించారని తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు.

# నిజాంసాగర్ ప్రాజెక్టును పర్యాటకంగా అభివృద్ధి చేస్తాం





## మంత్రి జూపల్లి కృష్ణారావు

**నిజాంసాగర్ క్రైమ్ మిర్రర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ మరియు పర్యాటక శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు,జుక్కల్ ఎమ్మెల్యే తోటా లక్ష్మి కాంతారావు,జిల్లా కలెక్టర్,అధికారులతో కలిసి టూరిజం ప్రమోషన్ లో భాగంగా శనివారం కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ ప్రాజెక్టును,పవర్ హౌస్ ను,గోల్ బంగ్లా,గుల్ గస్త్ బంగ్లా,విఐపి గార్డెన్,స్విమ్మింగ్ పూల్ తదితర కట్టడాలను సందర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు నిజంసాగర్ ప్రాజెక్టు యొక్క విశిష్టతను మంత్రి జూపల్లికి వివరించారు.అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ...దశాబ్దాల క్రితం ఎటువంటి సాంకేతిక పరిజ్ఞానం లేని కాలంలో నిర్మించిన నిజాంసాగర్ ప్రాజెక్టు ఇప్పటికి చెక్కు చెదరకుండా ధృడంగా ఉందని అన్నారు.27 టీఎంసీల సామర్థ్యం కలిగిన ఈ ప్రాజెక్టు ఏడాది పొడవునా ప్రాజెక్టు కింద ఆయకట్టుకు నీళ్లు అందించిన ఇంకా 5 టీఎంసీలు మిగిలి ఉంటుంది,పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి అద్భుతంగా ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.నిజాంసాగర్ ప్రాజెక్టు ఎత్తైన ప్రదేశంలో,ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉండడం వల్ల పర్యాటకులను ఆకర్షిస్తుందని అన్నారు.వచ్చే శాసనసభ సమావేశాల్లో టూరిజం పాలసీని ప్రవేశ పెట్టనున్నట్లు మంత్రి తెలిపారు..జనవరి నుండి టెండర్లు పిలిచి పబ్లిక్ ప్రైవేట్ పార్ట్ నర్ షిప్ తో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తామన్నారు.ఇక్కడ 10 మెగా వాట్ల హైడల్ పవర్ ఉత్పత్తి అవుతుందని.కొన్ని సమస్యల కారణంగా పవర్ ఉత్పత్తి ఆగిపోయిందని,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో చర్చించి త్వరలోనే విద్యుత్ ఉత్పత్తి పునరుద్ధరణ చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్,అడిషనల్ కలెక్టర్ విక్టర్,బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి,నీటిపారుదల శాఖ సీఈ శ్రీనివాస్,నీటిపారుదల శాఖ ఎస్ఈ వాసంతి,ఈఈ సోలమన్,ఏఈఈ శివప్రసాద్,జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీపతి,తాహాసిల్దార్ బిక్షపతి,ఎంపీడీవో గంగాధర్,వ్యవసాయ శాఖ అధికారి అమర్ ప్రసాద్,పర్యటక శాఖ అధికారులతో పాటు జెన్ కో అధికారులు,పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు చీకోటి మనోజ్ కుమార్,ఉమ్మడి నిజంసాగర్ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్,రవీందర్ రెడ్డి,అనీష్ పటేల్,రామ్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఆరు అబద్దాలు, 66 మోసాలతో కాలం వెల్లదీస్తుంది

### రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జీ మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి

**గండిపేట్(క్రైం మిర్రర్):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు అబద్దాలు, 66 మోసాలు చేస్తూ కాలం వెల్లదీస్తుందని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జీ మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలన వైఫల్యాలపై నిర్వహించిన ఆరు అబద్దాలు, 66 మోసాలు అనే నినాదంతో బీజేపీ తలపెట్టి పోరు సభ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలివెళ్లారు. కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి, జాతీయ అధ్యక్షులు జేపి నడ్డా బహిరంగ సభకు రాజేంద్రనగర్ నియోజకవర్గం మండల స్థాయి, మున్సిపాలిటీ ప్రాంతాల నుంచి భారీ ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ జన సమీకరణతో బహిరంగ సభకు బయలుదేరడం జరిగింది.

## అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటం ఉండాలి - రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీజేవైఎం అధ్యక్షుడు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కి నరేంద్ర మోడీ చిత్రపటం అన్ని ప్రభుత్వ కార్యాలయంలో ఏర్పాటు చేయాలని, అదేవిధంగా నరేంద్ర మోడీ చిత్రపటాన్ని కమిషనర్ కి అందజేశారు. ఈ సందర్భంగా రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఉన్నటువంటి అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో నరేంద్ర మోడీ చిత్రపటాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రంలో ప్రతి ఒక్క అభివృద్ధి పనుల్లో కేంద్రం నిధులు ఉంటాయని గుర్తు చేశారు గత ప్రభుత్వం దేశ ప్రధానికి గౌరవం ఇవ్వకపోతే ప్రజలు రాష్ట్రంలో ఏ తీర్పును ఇచ్చారో అదే గతి ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు లోకం, రాష్ట్ర ఓబిసి మోర్చా కార్యదర్శి లాలా సందీప్ సీనియర్ నాయకులు రాజ్ కుమార్, గోపాల్, సైదులు, దేశపాక జగన్, ప్రవీణ్ గౌడ్, లక్ష్మణ్, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## టీపీఎస్‌యూ రాజేంద్రనగర్ మండల కమిటి నియామకం



**గండిపేట్(క్రైం మిర్రర్):** ఉపాధ్యాయులంతా తమ సమస్యల పరిష్కారం కోసం కలిసికట్టుగా ఉండాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(టిపిఎస్‌యూ) రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కోట్ల కాశీరావు అన్నారు. రాజేంద్రనగర్ మండల నూతన శాఖను ఆయన అధ్యక్షతన ఏర్పాటు చేశారు. మండల గౌరవ అధ్యక్షులుగా ఏ.వినోద్‌కుమార్, మండల అధ్యక్షులుగా మదగని బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా గుంజారి బాలకృష్ణ, కోశాధికారిగా అవుల అనిల్‌కుమార్, మహిళా కన్వీనర్‌గా బుద్దం విజయమ్మ, మహిళా ఉపాధ్యక్షురాలుగా బి.నాగమణి, సభ్యులు ఎం.పి.రాజు, గోపాల్ తదితరులు ఎన్నికైయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటి సభ్యులను అభినందించి సన్మానించారు.



## వెల్దుర్తిలో ఆటో డ్రైవర్ల ఆందోళన తగు న్యాయం చేయాలని డిమాండ్

**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి డిసెంబర్ 07 :** నర్సాపూర్ నియోజవర్గంలోని వెల్దుర్తి మండల కేంద్రంలో ఆటో కార్మికులు నిరసన కార్యక్రమం చేపట్టారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో తాము ఉపాధి కోల్పోయామని ఆటో కార్మికుల జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు శనివారం నాడు నిరసన కార్యక్రమం చేపట్టారు. ప్రధాన రహదారిపై రాస్తారోకో చేపట్టి నినాదాలు చేశారు. అనంతరం ఆటో డ్రైవర్లు విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ఉచిత బస్సు వల్ల తాము రోడ్డుపాలు అయ్యామని తెలిపారు. రేవంత్ సర్కారు గెలిచిన వెంటనే ఆటో డ్రైవర్ల బ్రతుకు పై బాంబు వేశాడని విమర్శించారు. ఆటో డ్రైవర్లకు భృతిని కల్పించాలని లేదంటే వేరే ఏదన్నా పని చూపించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పడి సంబురాలు చేసుకుంటున్నదని అదే ప్రభుత్వం వల్ల జీవన భృతిని కోల్పోయామని తెలిపారు. ఆటో డ్రైవర్లకు సరైన న్యాయం చెయ్యక పోతే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతామని డిమాండ్ చేశారు.

## చారిత్రాత్మక కౌలాస్ కోటను సందర్శించిన మంత్రి జూపల్లి కృష్ణారావు



**జుక్కల్ క్రైమ్ మిర్రర్ న్యూస్:** కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలంలోని ప్రసిద్దిగాంచిన పురాతన నిర్మాణమైన కౌలాస్ కోటను తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ %d% పర్యాటక శాఖ మరియు నిజామాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు శనివారం జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు,కామారెడ్డి జిల్లా కలెక్టర్,అధికారులతో కలిసి కౌలాస్ కోటను సందర్శించారు.మెట్ల మార్గంలో కాలినడకన కౌలాస్ కోట మీదకు చేరుకున్నారు.కోటలోని పురాతన కట్టడాలు,రాజముద్రలు,భారీ ఫిరంగులు,బురుజులు,దేవాలయాలు మొదలగు వాటిని మంత్రి పరిశీలించారు.కౌలాస్ కోట యొక్క విశిష్టత,ప్రాముఖ్యతలను కౌలాస్ కోట వంశీయులు మంత్రికి వివరించారు.12వ శతాబ్దంలో కాకతీయులు నిర్మించిన ప్రాచీనమైన ఈ కోట ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకుందని,మరమ్మతులు చేపట్టి కోటకు పూర్వ వైభవం తీసుకురావాలని ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు,మంత్రి జూపల్లి కృష్ణారావుకు విజ్ఞప్తి చేశారు.కౌలాస్ నాలాపై వంతెన నిర్మించాలని మంత్రికి విన్నవించారు.ప్రాచీన కట్టడాలు,పురాతన నిర్మాణాలు,కళాఖండాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని మంత్రి అన్నారు.తెలంగాణ ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేస్తుందని తెలిపారు.కోటలోని శిథిలావస్థకు చేరుకున్న నిర్మాణాలకు మరమత్తులు చేపట్టి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్,బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి,ప్రభుత్వ అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



## మహిళా సంక్షేమమే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### నార్సింగి మున్సిపాలిటీలో ఇందిరా మహిళా భక్తి క్యాంటీన్ ప్రారంభం

గండిపేట్(క్రైం మిర్రర్): మహిళలకు స్వయం ఉపాధే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్‌రెడ్డి కషి చేస్తున్నారని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా ప్రజా పాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమంలో భాగంగా నార్సింగి మున్సిపాలిటీలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జువ్వాడి ఇందిరారావు, తెలంగాణ ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్‌ముదిరాజ్, టియూఎఫ్ఐడిసి చైర్మన్ చల్ల నర్సింహ్మారెడ్డిలు పాల్గొని ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌లను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలందరిని కోటీశ్వరులను చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ ఇవ్వడం హర్షించదగ్గ విషయమన్నారు. జిల్లాలోని కేంద్రాల్లో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌లను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ద్వారా ఐదు కోట్ల రూపాయల నిధులు కేటాయించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో మహిళలు అధైర్యపడే అవకాశం లేకుండా అనేక పథకాలను ప్రవేశపెడుతున్న ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందన్నారు. అందరికి సహాయ సహకారాలు కల్పిస్తు వారిఅభ్యున్నతికి తమవంతు బాధ్యత వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి, చైర్మన్ నాగ పూర్ణ శ్రీనివాస్, వైస్ చైర్మన్ విజయ్ బాబు, మండల అధ్యక్షులు అశోక్ యాదవ్,కౌన్సిలర్లు అమరేందర్ రెడ్డి, ఉషారాణి, ప్రవళిక కిరణ్, మాజీ సర్పంచ్ గండయ్య,మాజీ సర్పంచ్‌లు, పార్టీ అధ్యక్షులు, మార్కెట్ కమిటి చైర్మన్‌లు, నాయకులు, కార్యకర్తలు, సభ్యులు పాల్గొన్నారు.



# తామూ కోరుకుంటున్నది అదే

## మమత వ్యాఖ్యలపై సంజయ్ రౌత్ స్పందన





**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** అవకాశం ఇస్తే ఇండియా కూటమి సారథ్య బాధ్యతలు చేపట్టేందుకు తాను సిద్ధంగా ఉన్నానని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రకటించిన విషయం తెలిసిందే. దీదీ ప్రకటనపై శివసేన (యూటీబీ) నేత సంజయ్ రౌత్ తాజాగా స్పందించారు. తాము కోరుకుంటున్నది కూడా అదే అని వ్యాఖ్యానించారు. ఈ విషయంపై మాట్లాడేందుకు త్వరలో కోల్‌కతా వెళ్లనున్నట్లు చెప్పారు. 'మమతా జీ అభిప్రాయం మాకు తెలుసు. ఆమె భారత కూటమిలో ప్రధాన భాగస్వామి కావాలనే మేమూ కోరుకుంటున్నాం. దీదీ అయినా, అరవింద్ కేజ్రీవాల్ అయినా, శివసేన అయినా.. మేమంతా కలిసే ఉన్నాం. ఈ విషయంపై మమతా బెనర్జీతో మాట్లాడేందుకు మేము త్వరలో కోల్‌కతా వెళ్తాం' అని సంజయ్ రౌత్ విలేకరుల సమావేశంలో అన్నారు. కాగా, ప్రతిపక్ష ఇండియా కూటమి పనితీరు పట్ల పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం బెంగాల్ వార్తా చానెల్ న్యూస్ 18 బంగ్లాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా తన పాత్రను కొనసాగిస్తూనే ప్రతిపక్ష కూటమికి సారథిగా వ్యవహరిస్తూ రెండు బాధ్యతలను సమర్థంగా నిర్వహించగలనని చెప్పారు. ఇండియా కూటమిని తాను ఏర్పాటు చేశానని, అవకాశం ఇస్తే కూటమి సజావుగా నడిచేలా చూసుకుంటానని మమత చెప్పారు. బెంగాల్ నుంచే కూటమిని నడిపించగలనని పేర్కొన్నారు.

# విరాళం దాతలకు సంవత్సరానికి మూడుసార్లు వీఐపీ బ్రేక్ దర్శనాలు

**తిరుమల, (క్రైమ్ మిర్రర్):** ఆనంద నిలయం అనంత స్వర్ణమయం పథకానికి విరాళం ఇచ్చిన దాతలకు వీఐపీ బ్రేక్ (జనరల్) దర్శనాలను ఇవ్వాలని టీటీడీ బోర్డు నిర్ణయం తీసుకుంది. 2008లో టీటీడీ సంకల్పించిన ఈ పథకాన్ని కొన్ని అనివార్య కారణాల వల్ల నిలిపివేశారు. అప్పట్లో ఈ పథకానికి విరాళం ఇచ్చిన దాతలకు అర్చనానంతర దర్శనం కల్పించాలని నిర్ణయం తీసుకున్నారు. అర్చనానంతర దర్శనానికి బదులుగా గరిష్టంగా 5గురు కుటుంబ సభ్యులకు సంవత్సరానికి 3 రోజులు వీఐపీ బ్రేక్ జనరల్ దర్శనాలకు అనుమతి ఇవ్వాలని, రూ. 2,500 టారిఫ్‌లో సంవత్సరానికి 3 రోజులు వసతి , సంవత్సరానికి ఒకసారి 20 చిన్న లడ్డూలు ప్రసాదంగా అందించాలని నిర్ణయించింది. దాతల దర్శన సమయంలో సంవత్సరానికి ఒకసారి బహుమానంగా ఒక దుపట్టా, ఒక బ్లౌజ్, మొదటిసారి దర్శన సమయంలో 5 గ్రాముల బంగారు డాలర్, 50-గ్రాముల వెండి నాణెం బహుమానంగా ఇవ్వనున్నట్లు వెల్లడించింది. సంవత్సరానికి ఒకసారి పది మహాప్రసాదం ప్యాకెట్లు, విరాళం పాస్‌బుక్ జారీ చేసిన తేదీ నుంచి 25 సంవత్సరాల పాటు ఈ సేవలు అందుతాయని స్పష్టం చేసింది.

# రేషన్ బియ్యం అక్రమాలపై విచారణ సంతోషకరం

**సోలార్ విద్యుత్ ఒప్పందాల ముడుపులపై విచారణ ఎక్కడ? : వైఎస్ షర్మిల**




**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** రేషన్ బియ్యం అక్రమాలపై విచారణకు స్పెషల్ సిట్ వేయడం సంతోషకరమని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల హర్షం వ్యక్తం చేశారు. మరి సోలార్ విద్యుత్ ఒప్పందాల్లో జరిగిన రూ.1750 కోట్ల ముడుపులపై విచారణ ఎక్కడ అని ప్రశ్నించారు. బియ్యం మాఫియాపై పెట్టిన శ్రద్ధ.. అదానీ అక్రమ డీల్‌పై ఎందుకు పెట్టలేక పోతున్నారని కూటమి ప్రభుత్వాన్ని నిలదీసింది. అమెరికా దర్యాప్తు సంస్థలు ఇచ్చిన నివేదికలకు విలువ లేదా ? మాజీ ముఖ్యమంత్రి స్వయంగా లంచాలు తీసుకున్నారని నివేదిక ఇస్తే , నిజాలు నిగ్గు తేల్చే బాధ్యత మీది కాదా? మీరు కూడా అదానీకి అమ్ముడుపోయారా? తీగ లాగితే మాజీ ముఖ్యమంత్రితో పాటు, అదానీని సైతం అరెస్టు చేయాల్సి వస్తుందని భయపడుతున్నారా? నోరు విప్పకుండా, విచారణ చేయకుండా మౌనంగా ఉండేందుకు అదానీ మీకు ఎంత లంచాలు ఆఫర్ చేశారు అని కూటమి ప్రభుత్వ నాయకులను వైఎస్ షర్మిల నిలదీశారు. టీడీపీ ప్రతిపక్షంలో ఉండగా.. సెకీతో చేసుకున్న ఒప్పందంలో భారీ అవినీతి జరిగిందని అన్నారని.. టెండర్లు లేకుండా అదానీకి కట్టబెట్టడం అంటే పెద్ద ఎత్తున లంచాలు తీసుకున్నారని ఆరోపణలు చేశారని గుర్తుచేశారు. గుజరాత్ లో రూ 1.99 పైసలు దొరికే సోలార్ విద్యుత్ ను రాష్ట్ర ప్రభుత్వం రూ.2.49 పైసలకు ఎలా కొన్నారని ఉద్యమాలు చేశారని అన్నారు. 25 ఏళ్ల పాటు డీల్ అంటే రాష్ట్ర ప్రజల నెత్తిన లక్ష కోట్ల అదనపు భారం పడిందని చెప్పారన్నారు. ఇది ప్రజలను అదానీ కోసం నిలువునా దోచి పెట్టడం అని చెప్పారని వ్యాఖ్యానించారు. ఈ డీల్ రద్దు చేయాలని ఇప్పటి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ద్వారా హైకోర్టులో కేసు కూడా వేయించారని గుర్తుచేశారు. అధికారంలో వచ్చాక నిజాలు నిగ్గు తేలుస్తాం అని.. గొప్ప గొప్ప మాటలు చెప్పారని.. మరి ఇప్పుడేమైంది చంద్రబాబు అని నిలదీశారు.

# కేరళ నర్సులపై భారీ కేసులు నమోదు

**కొచ్చి, (క్రైమ్ మిర్రర్):** కేరళ నర్సులపై భారీ కేసులు నమోదు అయ్యాయి. కువైట్‌కు చెందిన గల్ఫ్ బ్యాంక్ నుంచి కోట్ల రుణం తీసుకుని ఉడాయించారు. సుమారు 1400 మంది మలయాళీలు.. దాదాపు 700 కోట్ల రుణం తీసుకుని ఎగ్గొట్టినట్లు తెలుస్తోంది. సాలరీ సర్టిఫికేట్లను గ్యారెంటీగా పెట్టి .. గల్ఫ్ బ్యాంక్ నుంచి రుణం తీసుకున్నట్లు తెలుస్తోంది. దీనిపై కేరళలో దర్యాప్తు మొదలైంది. ఈ నేపథ్యంలో గల్ఫ్ బ్యాంక్‌కు చెందిన డిప్యూటీ జనరల్ మేనేజర్ కేరళను విజిట్ చేశారు. లా అండ్ ఆర్డర్ ఏడీజీపీకి ఆయన ఫిర్యాదు చేశాడు. ఆ ఫిర్యాదు ఆధారంగా ఇప్పటికే 10 కేసులు నమోదు చేశారు. ఎర్నాకుళం, కొట్టాయం జిల్లాల్లో ఆ కేసులు నమోదు అయ్యాయి. ఒక్కొక్క నర్సు సుమారు 50 లక్షల నుంచి 2 కోట్ల వరకు రుణం తీసుకున్నట్లు తెలుస్తోంది. గల్ఫ్ బ్యాంక్ కువైట్ షేర్‌హోల్డింగ్ కంపెనీ లో మోసం జరిగినట్లు గుర్తించారు. నిందితుల్లో ఎక్కువ శాతం మంది నర్సులే ఉన్నట్లు తేలింది. డిఫాల్టర్ల వివరాలను పోలీసులకు బ్యాంకు వెల్లడించింది. ఆ వివరాల ఆధారంగా కేసులను రిజిస్టర్ చేస్తున్నారు. మూడు నెలల క్రితం బ్యాంకులో ఫ్రాడ్ జరిగినట్లు గుర్తించారు. తొలుత చిన్న రుణాలను తీసుకుని.. వాటిని సకాలంలో చెల్లించేవారు. దీంతో బ్యాంకు నమ్మకాన్ని గెలుచుకునేవారు. 2020 నుంచి 2022 మధ్య కాలంలో ఈ ఫ్రాడ్ జరిగింది. ఆ తర్వాత భారీ మొత్తంలో లోన్ తీసుకుని .. విదేశాలకు లేదా స్వంత దేశాలకు వెళ్లిపోతున్నట్లు బ్యాంక్ ఆరోపించింది. రుణం తీసుకున్న వారి లోకల్ అడ్రెస్సులు బ్యాంక్ వద్ద ఉన్నాయి. ఆ వివరాలను పోలీసులకు అందజేశారు. చాలా ప్లాన్ ప్రకారం ఫ్రాడ్ జరిగినట్లు గుర్తించిన బ్యాంకు అధికారులు.. ఈ కేసులో దర్యాప్తు కోసం కేరళ పోలీసుల్ని ఆశ్రయించారు.

# పాఠశాలల నుంచే డ్రగ్స్ వ్యతిరేక పోరాటం

## ఈగిల్ వ్యవస్థతో గంజాయి నిర్మూలన

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## టీచర్-పేరెంట్స్ మీటింగ్‌లో బాబు హెచ్చరిక



**బాపట్ల (క్రైమ్ మిర్రర్):** డ్రగ్స్ వ్యతిరేక పోరాటం పాఠశాలల నుంచే ప్రారంభం కావాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. పిల్లల చదువును తల్లిదండ్రులు పర్యవేక్షించాలి. వారు స్మార్ట్‌ఫోన్లకు బానిసలు కాకుండా చూసుకోవాలి. డ్రగ్స్ వ్యసనానికి విద్యార్థులు దూరంగా ఉండాలి. మానవ సంబంధాలను మాదక ద్రవ్యాలు నాశనం చేస్తాయి. రాష్ట్రంలో ఈగల్ పేరుతో డ్రగ్స్ నిరోధక వ్యవస్థను ఏర్పాటు చేశాం. ఈ రక్కసిని కర్కశంగా అణచివేస్తామన్నారు. ఈగల్ వ్యవస్థపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈగల్ వ్యవస్థను తీసుకువచ్చి గంజాయి వినియోగాన్ని పూర్తిగా నివారిస్తామని తెలిపారు. బాపట్ల మున్సిపల్ పాఠశాలలో శనివారం పేరెంట్స్-టీచర్స్ సమావేశం జరిగింది. బాపట్లలో మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్‌లో సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ పాల్గొన్నారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులతో చంద్రబాబు, లోకేష్ మాట్లాడారు. తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులతో చంద్రబాబు, లోకేష్ ముఖాముఖి నిర్వహించారు. ఎలక్ట్రానిక్ డివైసెస్‌తో జాగ్రత్తగా ఉండాలని సూచించారు.సైబర్ నేరగాళ్లు చాలా మంది తయారయ్యారని వారి చర్యలకు అడ్డుకట్ట వేయాలని అన్నారు. మాయమాటలతో స్నేహం పేరుతో జీవితాలు నాశనం చేసే స్థాయికు వారు వచ్చారన్నారు. టెక్నాలజీతో మంచితో పాటు చెడు ఉంటుందని గుర్తుంచుకోవాలని అన్నారు. 24 గంటలపాటు ఫోన్ చూడటం వ్యసనం.. అదొక బలహీనత అని చెప్పారు. టీచర్లు, తల్లిదండ్రులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. డ్రగ్స్ బారిన పడి జీవితాలను పాడు చేసుకోవద్దని అన్నారు. ఒకసారి డ్రగ్స్ వ్యసనంలో పడితే తిరిగి మామూలు మనిషి కావడం కష్టమన్నారు. ఆ వ్యసనం సర్వనాశనం చేస్తుందని హెచ్చరించారు. గంజాయి కూరగాయల్లా ఇంటి దగ్గరే పండించే స్థాయికి వచ్చారని సీఎం చంద్రబాబు చెప్పారు. బాపట్ల సభలో చంద్రబాబు కొద్దిసేపు మౌనం పాటించారు. దీని వెనుక గొప్ప సంస్కారం ఉంది. బాపట్ల మున్సిపల్ హైస్కూల్లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం జరుగుతుంది. డ్రగ్స్ వద్దు బ్రో అంటూ విద్యార్థి ప్రసంగించాడు.. ఆ విద్యార్థితో సీఎం మాట్లాడటం ప్రారంభించారు. ఇంతలో మసీదులో నుంచి నమాజ్ ప్రారంభమైంది. వెంటనే సీఎం చంద్రబాబు మౌనం పాటించారు.. అందరూ నిశ్శబ్దంగా ఉండాలని సూచించారు. నమాజ్ ముగిసిన వెంటనే.. మళ్లీ సీఎం చంద్రబాబు ప్రసంగం ప్రారంభమైంది.

# కుప్పంలో రెండు థియేటర్లు సీజ్




చిత్తూరు, డిసెంబర్7(ఆర్ఎన్ఎ): చిత్తూరు జిల్లా కుప్పంలో అల్లు అర్జున్ ఫ్యాన్స్‌కు షాక్ తగిలింది. పుష్ప 2 చిత్రం ప్రదర్శితమవుతున్న థియేటర్లను అధికారులు సీజ్ చేశారు. దీనిపై అల్లు అర్జున్ అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కుప్పంలో ఓ స్థానిక నేతకు చెందిన లక్ష్మీ, మహాలక్ష్మీ థియేటర్లలో పుష్ప 2 చిత్రాన్ని ప్రదర్శిస్తున్నారు. అయితే తాజాగా ఈ రెండు థియేటర్లను రెవెన్యూ అధికారులు సీజ్ చేశారు. థియేటర్ల లైసెన్స్ రెన్యువల్ చేసుకోకుండా, ఎన్‌వోసీ సర్టిఫికెట్ లేకుండానే సినిమాను ప్రదర్శిస్తున్నారంటూ నోటీసులు ఇచ్చారు. అర్ధాంతరంగా సినిమాను నిలిపివేసి మరీ థియేటర్‌కు తాళాలు వేశారు. దీంతో వీకెండ్‌లో సినిమా చూడాలని ఎంతో ఆశగా వచ్చిన ఫ్యాన్స్ తీవ్ర నిరాశకు గురయ్యారు. లైసెన్స్ రెన్యువల్ చేసుకోకుండా థియేటర్‌లో సినిమాలు ప్రదర్శిస్తున్నారని అధికారులు చెబుతున్నప్పటికీ.. దీనివెనుక కక్ష సాధింపు ఉన్నట్లుగా ఫ్యాన్స్ భావిస్తున్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల సమయంలో నంద్యాలకు వెళ్లిన అల్లు అర్జున్ వైసీపీ నేత శిల్పా రవికి మద్దతు పలకడం పవన్ కల్యాణ్ అభిమానులతో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలకు ఆగ్రహం తెప్పించింది. సొంత ఫ్యామిలీకి చెందిన జనసేన అధినేత పవన్ కల్యాణ్ పార్టీకి కాకుండా ప్రత్యర్థులకు ప్రచారం చేయడమేంటని అల్లు అర్జున్‌పై పలువురు కక్ష కట్టారు. ఈ క్రమంలోనే పుష్ప 2 సినిమాపై కావాల్సినంత నెగిటివ్ ప్రచారం చేయాలని చూశారు. కానీ డిసెంబర్ 5వ తేదీన విడుదలైన పుష్ప 2 చిత్రం బ్లాక్‌బస్టర్ టాక్‌తో దూసుకెళ్తోంది. తొలిరోజే అత్యధిక గ్రాస్ వసూలు చేసిన సినిమాగా కూడా రికార్డు సృష్టించింది. ఈ క్రమంలోనే బన్నీకి వస్తున్న క్రేజ్ చూసి ఓర్వలేకనే ఇలా టీడీపీ నాయకులు కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని అభిమానులు భావిస్తున్నారు.

# వైసీపీ బాధ్యతలు విజయమ్మకు అప్పగించాలి

**రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ**




అమరావతి (క్రైమ్ మిర్రర్): వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డిపై రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ విమర్శలు గుప్పించారు. విజయసాయి చీప్ ట్వీట్స్ పెట్టడం సరికాదని ఆమె విమర్శించారు. సీపోర్టు అక్రమాలు, రేషన్ మాఫియాను తప్పుదారి పట్టించడం కోసమే ఆయన ట్వీట్స్ చేస్తున్నారని అన్నారు. ఇలాగే ఉంటే వచ్చేసరి వైసీపీకి 11 సీట్లు కూడా రావని ఎద్దేవా చేశారు. ఇటీవల వైసీపీకి రాజీనామా చేసిన వాసిరెడ్డి పద్మ.. శనివారం ఉదయం విజయవాడ ఎంపీ కేశినేని చిన్నిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వాసిరెడ్డి పద్మ మాట్లాడుతూ.. విజయసాయి సలహాతోనే వైసీపీ ఓటమి పాలైందని ఆరోపించారు. వైసీపీ బాధ్యతలు విజయమ్మకు అప్పగించాలని సూచించారు. ఇటీవల వాసిరెడ్డి పద్మ వైసీపీని వీడారు. ఆ సమయంలో వైసీపీ చీఫ్ వైఎస్ జగన్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. పార్టీలో కష్టపడిన వారికోసం జగన్ ఇప్పుడు గుడ్‌బుక్, ప్రమోషన్లు అని అంటున్నారని వాసిరెడ్డి పద్మ చెప్పారు. నాయకులు, కార్యకర్తల కోసం ఉండాల్సింది గుడ్‌బుక్ కాదు.. గుండె బుక్ అని స్పష్టం చేశారు. వారికి ప్రమోషన్లు అనే పదం వాడటానికి రాజకీయ పార్టీ వ్యాపార కంపెనీ కాదు అని అన్నారు. ప్రాణాలు పెట్టిన కార్యకర్తలు అవసరం లేదనుకునే జగన్.. గుడ్‌బుక్ పేరుతో మరోసారి మోసంచేయడానికి సిద్ధపడుతున్నారని మండిపడ్డారు. జగన్‌కు పార్టీని నడిపించడంలో బాధ్యత లేదని.. పరిపాలన చేయడంలో బాధ్యత లేదని.. సమాజం పట్ల అంతకన్నా బాధ్యత లేదని వాసిరెడ్డి పద్మ విమర్శించారు. అప్రజాస్వామిక పద్ధతులు, నియంతృత్వ ధోరణులు ఉన్న నాయకుడిని ప్రజలు మెచ్చుకోరని గత ఎన్నికల తీర్పు స్పష్టంచేసిందని అన్నారు. వ్యక్తిగతంగా విధానాల పరంగా అనేక సందర్భాల్లో అసంతృప్తి ఉన్నప్పటికీ ఒక నిబద్ధత కలిగిన నాయకురాలిగా పార్టీలో పనిచేశానని వాసిరెడ్డి పద్మ తెలిపారు. ప్రజా తీర్పు తర్వాత అనేక విషయాలు సమీక్షించుకుని అంతర్మథనం చెంది వైసీపీని వీడాలని నిర్ణయం తీసుకున్నానని తెలిపారు.

# స్వల్పకాలంలోనే మూడుసార్లు భూకంపం

**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాన్ని వరుస భూకంపాలు వణికించాయి. మండి జిల్లాలో శనివారం తెల్లవారుజామున 2:26 గంటల ప్రాంతంలో భూకంపం సంభవించింది. స్వల్ప వ్యవధిలోనే మూడు సార్లు భూమి కంపించింది. రిక్టరు స్కేలుపై భూకంపం తీవ్రత 3.3గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది. భూమికి ఐదు కిలోమీటర్ల లోతులో భూకంపం కేంద్రాన్ని గుర్తించినట్లు తెలిపింది. వరుస ప్రకంపనలతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. నిద్ర నుంచి ఉలిక్కిపడి లేచి ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. అయితే, స్వల్ప స్థాయిలోనే ప్రకంపనలు నమోదు కావడంతో ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం సంభవించలేదు. కాగా, తెలంగాణ రాష్ట్రంలోనూ మరోసారి భూకంపం సంభవించింది. మహబూబ్ నగర్ జిల్లాలోని కౌకుంట్లలో 3.0 తీవ్రతతో భూ ప్రకంపనలు నమోదయ్యాయి.

# అజిత్ పవార్‌కు భారీ ఊరట



**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** డిప్యూటీ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన మరుసటి రోజే అజిత్ పవార్‌కు భారీ ఊరట లభించింది. గతంలో సీజ్ చేసిన కోట్లు విలువైన బినామీ ఆస్తులను ఆదాయపన్ను శాఖ తాజాగా క్లియర్ చేసింది. అజిత్ పవార్, అతని కుటుంబ సభ్యులు బినామీ ఆస్తులు కలిగి ఉన్నారనే ఆరోపణలను ఆదాయ పన్నుశాఖ (ఇన్‌కమ్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్)కు చెందిన బినామీ ఆస్తుల లావాదేవీల నిరోధక అప్పీలెట్ ట్రిబునల్ కొట్టిపారేసింది. ఈ నేపథ్యంలో ఆయనకు ఊరట కల్పించింది. కాగా, బినామీ ఆస్తులు కలిగి ఉన్నారనే ఆరోపణలపై 2021 అక్టోబర్ 7న అజిత్ పవార్‌కు చెందిన సుమారు 1000 కోట్ల ఆస్తులను ఆదాయపన్ను శాఖ సీజ్ చేసిన విషయం తెలిసిందే. ముంబైలోని నారీమన్ పాయింట్ వద్ద ఉన్న నిర్మల్ టవర్‌తో పాటు మొత్తం ఐదు ప్రాపర్టీలను ఐటీ శాఖకు అటాచ్ చేసింది. వాటిలో నిర్మల్ టవర్‌తోపాటు సతారాలోని షుగర్ ఫ్యాక్టరీ, ఢిల్లీలోని ఫ్లాట్, గోవాలోని రిసార్ట్ సహా పలు ఆస్తులు ఉన్నాయి. బినామీ ప్రాపర్టీల లబ్ధిదారుల్లో అజిత్ పవార్, ఆయన కుటుంబం ఉన్నట్లు ఆదాయపన్ను శాఖ అధికారులు అప్పుడు ఓ ప్రకటనలో తెలిపారు. అజిత్ ఫ్యామిలీపై యాంటీ బినామీ చట్టం కింద కేసు బుక్ చేశారు. అజిత్ తన ఆస్తులను న్యాయమైన పద్ధతిలో ఆర్జించలేదని ఐటీశాఖ తెలిపింది. అయితే తనకు లింకు ఉన్న అన్ని సంస్థలు క్రమ పద్ధతిలో పన్నులు చెల్లించినట్లు అజిత్ పవార్ చెప్పారు. ప్రతి ఏడాది పన్నులు చెల్లిస్తామని, ఆర్థిక మంత్రి అయినప్పటి నుంచి ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తున్నానని, తనతో లింకున్న అన్ని కంపెనీలు పన్నులు చెల్లించినట్లు అజిత్ వెల్లడించారు.

క్రైమ్ మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు


# తెలంగాణ పోలీస్ అకాడామీని సందర్శించిన డీజీపీ






గండిపేట్(క్రైం మిర్రర్): తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడామీ(టిజిపిఏ)లోని రాణి రుద్రమ దేవి సమావేశ మందిరంలో శిక్షణ పొందుతున్న 323 మంది ప్రీ%-%ప్రమోషనల్ ట్రై నీలతో శనివారం తెలంగాణ డీజీపీ డాక్టర్ జితేందర్ ఇంటరాక్షన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడంలో నిబద్ధత కలిగి ఉండాలన్నారు. ప్రజలు విశ్వసంపొందాలని కోరారు. ప్రజా సేవ చేయాలని అభిరుచి కూడా కలిగి ఉండాలన్నారు. ముఖ్యంగా శిక్షణ పొందుతున్న వారిలో ఎక్కువ మంది పదవి విరమణకు దగ్గరగా ఉన్నందున ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పదవీ విరమణ తర్వాత అర్థవంతమైన లక్ష్యాలపై దష్టి పెట్టాలన్నారు. సేవ చేసే ప్రజల అంచనాలను అందుకోవాలని వారిని ప్రొత్సహించాలన్నారు. ట్రై నీలు వివిధ జోన్ల నుంచి వచ్చారన్నారు. జోన్%-%6(చార్మినార్) నుంచి 145 మంది, జోన్%-%5(యాదాద్రి) నుంచి 90 మంది, మల్టీజోన్%-%1, మల్టీజోన్%-%2ల నుంచి పాల్గొన్నారు. టిజిపిఏ డైరెక్టర్ అభిలాషా బిష్త్ మాట్లాడుతూ ప్రీ%-%ప్రమోషనల్ ట్రై నీల శిక్షణకు అకాడామీ ఆరోగ్యం, నాయకత్వం అభివృద్ధిపై దృష్టి సారించి అత్యాధునిక మౌలిక సదుపాయాలను కల్పించామన్నారు. వీరికి శిక్షణలో స్టేషన్ హౌస్ మేనేజ్‌మెంట్, సైబర్ క్రై మ్, నాయకత్వం, యోగా, ఫీల్డ్ వ్యూహాలలోని అంశాలను బోధించడం జరుగుతుందన్నారు. ట్రై నీలకు ఈ శిక్షణ 2025 జనవరి 13వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ డి.మురలీధర్, డిప్యూటీ డైరెక్టర్లు వెంకటేశ్వర్లు, సి.నర్మద, అకాడామీలోని అసిస్టెంట్ డైరెక్టర్లు, ఫ్యాకల్టీ సభ్యులు, ట్రై నీలు తదితరులు పాల్గొన్నారు.



## మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డిని కలిసిన టీఆర్ఆర్ఎస్ నాయకులు

**మహబూబ్ నగర్, డిసెంబర్ 07(క్రైమ్ మిర్రర్):** మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డిని కలిసిన తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి నాయకులు సభ్యులు కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగింది. సోమవారం నుండి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల్లో రజకులను ఎస్సీ జాబితాలో చేర్చుతూ అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని అలాగే రజకులకు ప్రత్యేక ఫెడరేషన్ ఏర్పాటు చేసి రజకులను ఆదుకోవాలని ప్రత్యేక బడ్జెట్ కేటాయించి వృత్తిదారులను ఆదుకోవాలని రజక వృత్తిదారులకు 10 లక్షల బీమా తో పాటు రజక బంధు 10 లక్షలు ఇచ్చి ఆదుకోవాలని అన్ని మండల కేంద్రాల్లో ఆధునిక దోబిగాట్లు ఏర్పాటు చేయాలని తదితర సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రజక రిజర్వేషన్ సమితి పట్టణ అధ్యక్షులు బాలకృష్ణ బండారి గౌరవాధ్యక్షులు యాదేశ్ కుమార్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగేష్, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కే శివన్న,ప్రధాన కార్యదర్శి సీఎం చంద్రమౌళి, మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు ఎస్ రాజు, ఉపాధ్యక్షులు నాగరాజు, ఉద్యోగ సంఘం నాయకులు సతీష్, యాదయ్య,ధర్మపురం జంగయ్య, రఘు,సత్యం,రాజు, కేశవులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీష్‌రావును కలిసిన మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ నాయకులు. ..



గండిపేట్(క్రైం మిర్రర్): నిరంతరం ప్రజల్లో ఉంటూ వారి సమస్యల పరిష్కారంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ముందుండాలని మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు. మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ నాయకులు శనివారం మాజీ మంత్రి హరీష్‌రావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ఆయనతో చర్చించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఆలస్యం నవీన్‌కుమార్, మాల్యాద్రినాయుడు, ఆరిఫ్ తదితరులున్నారు.

## తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణలో మహిళలను భాగస్వామ్యం చేయాలి

**బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర**



**గండిపేట్(క్రైం మిర్రర్):** బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర ఆధ్వర్యంలో శనివారం కార్పొరేషన్ కార్యాలయంలో సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన విజయోత్సవాలు కార్యక్రమంలో భాగంగా తెలంగాణ సెక్రటేరియట్‌లో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమం చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ పరిధిలోని మహిళలను భాగస్వాములను చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధికారులు, రిసోర్స్ పర్సన్స్(ఆర్పీలు) అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.






## రవీంద్రభారతీలో జరిగిన ఐఎన్‌టియూసీ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న నాయకులు

గండిపేట్(క్రైం మిర్రర్): తెలంగాణ రాష్ట్ర ఐఎన్‌టియూసీ కాన్ఫరెన్స్ సమావేశానికి నాయకులు శనివారం పెద్దెత్తున తరలివెళ్లారు. రవీంద్రభారతీలో జరిగిన ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు, మాజీ రాజ్యసభ సభ్యులు జి.సంజీవరెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి ఆర్.డి.చంద్రశేఖర్, వైస్ ప్రెసిడెంట్ ప్రకాష్‌గౌడ్, నాగన్నగౌడ్, విజయ్‌కుమార్, ఐఎన్‌టియూసీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎన్.ధనుంజయ్, నారేగా ఫీల్డ్ అసిస్టెంట్‌తో కలిసి పాల్గొన్నారు.

## టీజీపీఏలో కట్టింగ్ ఎడ్జ్ సైబర్ షీల్డ్ ల్యాబ్‌ను ప్రారంభించిన డీజీపీ






గండిపేట్(క్రైం మిర్రర్): బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ హిమాయత్‌నగర్‌లోని రాజా బహదూర్ వెంకట రామిరెడ్డి తెలంగాణ స్టేట్ పోలీస్ అకాడామీలో సైబర్ షీల్డ్ ల్యాబ్‌ను తెలంగాణ డీజీపీ డాక్టర్ జితేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధునిక పోలీసింగ్‌లో సాంకేతిక పరిజ్ఞానం ఎంతో ముఖ్యమన్నారు. సామర్థ్యాలను పెంచుకోవడానికి ఈ కొత్త సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. అధునాతన సాధనాలను ఉపయోగించి సైబర్ నేరాలను ఎదుర్కొవడానికి పోలీసు అధికారులను సిద్ధం చేయడానికి ఈ అత్యాధునిక సదుపాయం రూపొందించామన్నారు. సైబర్ షీల్డ్ ల్యాబ్ అభివద్ధి చెందుతున్న సైబర్ బెదిరింపులను ఎదుర్కోవడంలో అవసరమైన నైపుణ్యాలను అందించడం లక్ష్యంగా సైబర్ షీల్డ్ ల్యాబ్ పని చేస్తుందన్నారు. డిజిటల్ ల్యాండ్ స్కేప్‌లో సంక్లిష్ట సవాళ్లను ఎదుర్కొవడానికి పోలీసు అధికారులను ఆధునిక పరికరముగా ఉపయోగించబడుతుందన్నారు. సైబర్ షీల్డ్ ల్యాబ్ ఇప్పుడు పని చేయడంతో తెలంగాణ పోలీసులు తమ పౌరులను సురక్షితమైన డిజిటల్ వాతావరనాన్ని అందించడంలో గణనీయమైన ముందడుగు వేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అకాడామీ డైరెక్టర్ అభిలాషా బిష్త్, జాయింట్ డైరెక్టర్ డి.మురలీధర్, డిప్యూటీ డైరెక్టర్లు వెంకటేశ్వర్లు, సి.నర్మద, అకాడామీలోని అసిస్టెంట్ డైరెక్టర్లు, ఫ్యాకల్టీ సభ్యులు పాల్గొన్నారు.




Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.